


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

ఆదివారం 2-11-2025 పేజీలు : 12


పరేడ్‌కు హాజరైన

# ఏఎస్సై దుర్మరణం

### వాక్ చేస్తుండగా వాటర్ ట్యాంక్ వాహనం ఢీకొని విషాదం



పేట్ బషీరాబాద్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): శనివారం ఉదయం పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కి చెందిన ఏఎస్సై ఆర్. దేవ్‌సింగ్ (వయసు 60 సంవత్సరాలు) పరేడ్ కోసం హాజరై దురదృష్టవశాత్తు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల పరేడ్ నిర్వహణ కోసం ఆయన ఉదయం 6 గంటల సమయంలో పీఎస్ఆర్ గార్డెన్స్‌లోని గ్రౌండ్‌కు వచ్చారు.

2 పేజీలో...

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మెదక్ జిల్లా ట్రాన్స్కో డీఈ



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 1 : మెదక్ జిల్లా ట్రాన్స్కో డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న పెద్ద తిమింగలంఏసీబీ వలలో పడింది ఎన్ని దాడులు చేసిన ప్రభుత్వ అధికారులు మారడం లేదు.స్థానిక ప్రభుత్వంలో స్థానిక ప్రభుత్వంలో అధికారులు విచ్చలవిడిగా లంచాలకు అలవాటు పడ్డారు.

4 పేజీలో...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హైకమిషనర్ ఆఫ్ కెనడా టు ఇండియా

# క్రిస్టోఫర్ కూటర్ బృందం భేటీ

ఐటీ, ఫార్మా, ఎయిరోస్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్ ను కోరిన సీఎం స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ లోనూ పెట్టుబడులకు ముందుకు రావాలని కోరిన సీఎం. ఈ సమావేశంలో శ్రీమతి కారెన్ , కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్, ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన సుదర్శన్ రెడ్డి గారు. ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ఉన్నరు

బోడుప్పల్ హోటళ్లలో మున్సిపల్ అధికారుల

# ఆకస్మిక తనిఖీలు..

**నిబంధనలు ఉల్లంఘించినవారికి రూ. జరిమానా .**

**ప్లాస్టిక్ వినియోగంపై కఠిన హెచ్చరిక**

**మున్సిపల్ కమిషనర్ ఏ శైలజ**



10 పేజీలో...



# నర్సాపూర్‌లో ఏకో పార్క్ ప్రారంభోత్సవం

- రాష్ట్రానికి తలమానికంగా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్
- టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కులి
- దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ

11 పేజీలో...



మద్దతు ధర వస్తుందో రాదో అన్న ఆందోళనతో అన్నదాత కన్నీటి వ్యథ

పెన్ పహాడ్, అక్టోబర్ 30( విజన్ ఆంధ్ర ) : వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు పెన్ పహాడ్ మండలంలోని అన్నదాతల గుండెల్లో గుబులు రేపాయి. వరి కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో పోసిన ధాన్యం నీట మునిగి చెడిపోతోంది. "ఈ ధాన్యానికి మద్దతు ధర వస్తుందో రాదో" అనే అనుమానంతో రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. నాట్లు వేసినప్పటి నుండి పంట చేతికి వచ్చే వరకు రాత్రింబవళ్లు కష్టపడ్డామని యూరియా కోసం రోజులు తరబడి క్యూలో నిలబడ్డామని పంట దిగుబడి తగ్గిందని, సకాలంలో ఎరువులు ఇవ్వలేదు. కల్లాలను కప్పే టార్పాన్ ఏర్పాట్లు చేయలేదు.వర్షం వచ్చి పంట చెడిపోతోందని,. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తిరస్కరిస్తే రైతులు ఇబ్బందులకు గురవుతారని , రైతులు బోర్లా కొట్టే ప్రమాదం ఉందని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. వర్షంతో నష్టపోయిన రైతులకు మద్దతు ధరతో పాటు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక 31 Oct 2025 - Page 6

# విజన్ ఆంధ్ర వార్తకు స్పందన

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అధికారులు

## ప్రతి కేంద్రానికి 20 టార్పాలిన్ పట్టాలు ఏర్పాటు

పెన్ పహాడ్, నవంబర్ 1( విజన్ ఆంధ్ర): మండల కేంద్రంతోపాటు, మహ్మదాపురం గ్రామంలో శనివారం అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సూచనలు ఇచ్చారు. భారీ వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం, రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవడంపై అధికారులు దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఏవో బానోత్ అనిల్ కుమార్, ఏపిఎం అంజయ్య మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున, కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లు కప్పాలని సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టాలు కప్పాలని, తడిసిన ధాన్యం ఆరబెట్టుకోవాలని రైతులకు సూచనలు ఇచ్చారు.



రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, కొనుగోలు కేంద్రాలతో పాటు, వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను కూడా అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వికాస్, సీసీ పద్మ, పి ఏ సి ఎస్ సిబ్బంది ఒగ్గు సైదులు,విజయ రైతులు బోల్లెద్దు రాజేష్, సైదులు, సాయి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వేగవంతంగా

# కాంగ్రెస్ వ్యూహాత్మక చర్చలు



కుతుబుల్లాపూర్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు వ్యూహాలను బలపరచడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు , ముఖ్య నాయకులు సన్నాహాలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో శుక్రవారం జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ సెక్రెటరీ విశ్వనాథన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పాల్గొని పార్టీ బలాన్ని పెంపొందించే మార్గాలను చర్చించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కూడా పాల్గొని నాయకులకు మార్గదర్శక సూచనలు చేశారు. నియోజకవర్గ అభ్యర్థి విజయం కోసం ప్రతి డివిజన్ స్థాయిలో సమన్వయ చర్యలు చేపట్టాలని, ప్రజల మధ్య పార్టీ కార్యకర్తలు చురుకుగా మమేకం కావాలని సూచించారు. షేక్‌పేట్ డివిజన్ ఇంచార్జ్‌లు, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఫహీం, మెట్టు సాయికుమార్, నీలం మధు, పూజల హరికృష్ణ తదితరులు పాల్గొని అభ్యర్థి విజయాన్ని సాధించేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొందించారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో జరిపిన ఈ సమావేశం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపాటుకు దారితీసేలా కీలకంగా నిలవనుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

:ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి

తెలకపల్లి, నవంబర్ 1(విజన్ ఆంధ్ర) గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని పర్వతాపురం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి మంజూరైన 13 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, నిర్మాణానికి ఎమ్మెల్సీ భూమి పూజ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎత్తపు సరిత,మాజీ సర్పంచి లక్ష్మమ్మ, మాజీ వార్డు మెంబర్,కొడిజాల సాయమ్మ, విండో వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు ప్రకాష్, కొడిజాల శివకుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేనయ్య, లింగమయ్య, జిలాని,నిసార్, ఫరీద్, మల్లేష్ గౌడ్, బాలస్వామి,మక్బుద్, తదితరులు పాల్గొన్నారు.



ఫ్లెక్సీ మరియు ప్రింటింగ్ యజమానులకు

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 1 : సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినసందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ, పోలీస్ కమిషనర్ గారి ఆదేశానుసారం ఫ్లెక్స్ ప్రింటింగ్ ఓనర్స్ అండ్ వర్కర్స్ కు నిబంధనలు పాటిస్తూ వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలో మెయిన్ చౌరస్తాల వద్ద మెయిన్ రోడ్డుకు వచ్చి వచ్చి పోయే వాహనాలకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా పెద్దపెద్ద ఫ్లెక్సీలు పెట్టవద్దని సూచించారు. ఫ్లెక్సీలు పెద్దగా పెట్టడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు సైడ్ పొంది వచ్చే వాహనాలు ఏర్పడక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు.

10 ఫీట్స్ పై ఫ్లెక్సీలు పెట్టవద్దని సూచించారు, ఫ్లెక్సీలు ప్రభుత్వ స్థలాలలో పెట్టవద్దన్నారు, ఏదైనా ప్రోగ్రాం ఉన్నప్పుడు ఫ్లెక్సీలు పెడితే ప్రోగ్రాం పూర్తికాగానే ఫ్లెక్సీలు తీసివేయాలని సూచించారు.ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా మాత్రమే ఫ్లెక్సీలు పెట్టుకోవాలని లేదంట సిద్దిపేట పట్టణంలో ఉన్న హోల్డింగ్స్‌కు ఫ్లెక్సీలు పెట్టుకోవాలనిసూచించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. మరియు షాపుల వద్ద కూడా వాహనాలను క్రమ పద్ధతిలో పెట్టుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని వ్యాపారస్తులకు సూచించారు.ఈకార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సిద్దిపేట పట్టణంలో ఉన్న వివిధ ఫ్లెక్సీ షాపుల యజమానులు, వర్కర్స్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం వెంపటి గ్రామ యువత!

## -అనాధ చిన్నారులకు రూ.60 వేల ఆర్థిక సహాయం అందజేత



తుంగతుర్తి నవంబర్ 1 ( విజన్ ఆంధ్ర ) : మానవత్వం చాటుకోవడంలో మరోసారి వెంపటి గ్రామ యువత, యువకులు, పెద్దలు ఆదర్శంగా నిలిచారు. తమకు పరిచయం లేని కుటుంబం ఆపదలో ఉన్నట్లు తెలిసిన వెంటనే సహాయ హస్తం చాపి, మానవతా విలువలను ప్రతిబింబించారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన బొజ్జ మహేష్ తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాడు. అంతకుముందు అతని భార్య కూడా అనారోగ్యంతో మరణించడంతో ఇద్దరు చిన్నారులు అనాధలుగా మిగిలారు. దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న ఆ చిన్నారుల గురించి గ్రామ యువత సోషల్ మీడియాలో తెలుసుకుని, వెంటనే స్పందించారు. మానవత్వంతో స్పందించిన గ్రామ యువకులు, యువత, పెద్దలు కలిసి రూ. 60,000 ఆర్థిక సహాయం అందజేశారు. అందులో గ్రామ యువత స్వయంగా రూ. 20,000, 2006%-%07 పదవ తరగతి బ్యాచ్ యువకులు రూ. 10,000, అలాగే కాలనీ వాసులు సన్నబియ్యం రూపంలో సహాయం చేశారు. ఈ సహాయం మొత్తాన్ని గ్రామ పెద్దల సమక్షంలో మృతుడి కుమారుడు, కుమార్తెకు అందజేశారు.తమ పిల్లలకు ఆర్థిక అండగా నిలిచిన గ్రామ యువతకు, పెద్దలకు మృతుడి తల్లిదండ్రులు కన్నీటితో కృతజ్ఞతలు తెలిపారు.మా పిల్లలు మీరంతా ఉన్నంత వరకు ఒంటరిగా లేరని నమ్మకం కలిగింది," అని వారు భావోద్వేగంగా చెప్పారు.ఏ ఆపద వచ్చినా ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్న వెంపటి గ్రామ యువత నిజంగా మానవత్వానికి ప్రతీకగా నిలిచారు. ఈ ఉదారతతో వెంపటి గ్రామ యువత గ్రామపెద్దలు మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని నిరూపించారు సహాయం అందజేసిన వారిలో: కూరపాటి సోమేష్, కొండగట్టుకుల పరుశురాం, పుల్లూరు వెంకన్న, గుండగాని శ్రీను, వెలమ మోహన్, నోముల మధుకర్, అబ్బగాని మహేష్, కొండగడుపుల నాగయ్య, తప్పెట్ల ఎల్లయ్య, కొండగడుపుల వీరస్వామి, కొండగడుపుల ముత్తయ్య, రామచంద్రు, నాగయ్య, రాజయ్య, సుధాకర్, రాపాక అభినవ్, పుల్లూరు యాకమల్లు తదితరులు ఉన్నారు.

# భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరుల ఆశయాలు సాధిద్దాం..

## సిపిఐ ఎంఎల్ (ప్రజా పంథా) మాస్ లైన్..



ఇల్లందు, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర)భారత విప్లవోద్యమంలో భూమి ,భుక్తి, విముక్తికై ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాల వెలుగులో ప్రయాణించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా,డివిజన్ నాయకులు బుర్ర వెంకన్న, అజ్మీర బిచ్చ, పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. కొమరారం గ్రామంలో శనివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కొమరారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న స్థూపాల వద్ద ఎర్రజెండాలను ఎగురవేసి కొమరారం గ్రామంలో అమరులైన పోట్ల కృష్ణమూర్తి,చుంచు వెంకన్న, ఏనుగుల వెంకన్న,కాంపాటి చంద్రన్న, పూనెం బుచ్చయ్య,గుర్రం ఇజ్రాయిల్, గుడిపల్లి పుష్ప రాజ్, దేవన్న తో పాటు 50 మంది అమరవీరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ఎలుగు శాంతారావు అధ్యక్షత వహించగా అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడిచిన 50 ఏళ్ల కాలంలో స్వంత జీవితాలను వదిలిపెట్టి కష్టాలు, కన్నీళ్లు భరిస్తూ జైలు, నిర్భంధాలను ఎదుర్కొని పీడిత ప్రజల పక్షాన నిలబడి కొట్లాడిన విప్లవకారులను దొరలు ,భూస్వాములు, గుండాలు హతమార్చారని, పోలీసు బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో వందలాదిమంది విప్లవ వీరులను పొట్టను పెట్టుకున్నారని తెలిపారు. గండి యాదన్న విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరుల ఆశయాల బాటలో ప్రయాణించి ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల, ప్రాంతీయ కమిటీ, కొమరారం గ్రామ కమిటీ నాయకులు బుర్ర రాఘవులు బుర్ర లక్ష్మయ్య చందావత్ బాలు చొప్పదంటి రాములు కాంపాటి జగ్గులు భూక్య పాషా అజ్మీర రాంజీ బాదావత్ రమేష్ సీతాఫలం చార్లెస్ బుర్రి పద్మ కోరం ముత్తక్కా యమున కాంపాటి ఎలేందర్ కాంపాటి మహేష్ మోడెం తిరుపతి, ముద్దు శెట్టి నరసింహారావు, గుగులోత్ తీసుకెళ్లామని ఒప్పుకున్నారు ఈరు బానోతు అశోక్ కుంజ సమ్మన్న, పల్లె రాములు, అలవాల కోటేష్, గుగులోతు పులియా, గుగులోతు శ్రీను (డి.ఎస్.పి) చిట్టి బద్రు, కాంపాటి సందీప్, పసుపులేటి సతీష్ కాంపాటి రాములు, ఇంకా తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో గుడిహత్నూర్ మండల బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01, (విజన్ ఆంధ్ర) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న రహమాత్ నగర్ డివిజన్ లో నేడు ఎన్నికల ప్రచారం నిర్వహించిన గుడిహత్నూర్ మండల బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు.. బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కారు గుర్తుకు తమ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.. ఈ ఎన్నికల ప్రచారంలో సీనియర్ నాయకులు జాదవ్ రమేష్ . మాధవ్ కేంద్రే . మాజీ ఉ పసర్పంచ్ సిదర్థ్ ససనే . మాజీ ఎంపీపీ జాదవ్ భీంరావ్ నాయక్ . మాధవ్ తెలంగే . సంజీవ్ సిర్సట్టే .. స్థానిక నాయకులు పాల్గొన్నారు

## నవంబర్ 3,4 లలో జిల్లాకు..తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత




## జాగృతి జనం బాటను విజయవంతం చేయండి

### తెలంగాణ జాగృతి జనరల్ సెక్రెటరీ నవీన్ చారి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 01, (విజన్ ఆంధ్ర) : రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ జాగృతి కల్వకుంట్ల కవిత తలపెట్టినటువంటి జాగృతి జనం బాటను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర జాగృతి ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ చారి అన్నారు, ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆదిలాబాద్ జిల్లాలో నవంబర్ 03,04 జిల్లాకి కల్వకుంట్ల కవిత పర్యటించనున్నారని ముఖ్యంగా జిల్లాలో నెలకొన్న సమస్యలు, రైతులు తేమశాతం, మద్దతు ధర, అకాలవర్షాల తో ఏర్పడిన పంట నష్టం తదితర అంశాలతో పడుతున్న ఇబ్బందులు పెండింగ్ లో ఉన్నా ప్రాజెక్ట్ లను సందర్శించి మేధావులతో మమేకమై సమస్యల కార్యాచరణకు సిద్ధం అవుతున్నారని అన్నారు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆదిలాబాద్ జిల్లా ప్రజలు హాజరవాలని కోరారు, ఇప్పటికే పలు సంఘాలు నాయకులను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, తెలంగాణ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మేక లలిత యాదవ్, జిల్లా నాయకులు సంగీత రెడ్డి తెలంగాణ జాగృతి బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మారన్న, తెలంగాణ జాగృతి ఆదిలాబాద్ జిల్లా నాయకులు వేణుగోపాల్ యాదవ్,రంగినేని శ్రీనివాస్, ప్రమోద్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పరేడ్‌కు హాజరైన ఏఎస్సై దుర్మరణం

పరేడ్ ప్రారంభానికి ముందు వాక్ చేస్తుండగా, ఉదయం సుమారు 6:50 గంటల సమయంలో ఒక ఐచర్ వాటర్ ట్యాంకర్ యూ-టర్న్ తీసుకుంటుండగా, ఆ వాహనం వెనుకభాగం ఏఎస్సై దేవ్‌సింగ్ ని తాకింది. తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే నేలపై పడిపోయారు. సహచర పోలీసులు వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఉదయం 8:18 గంటల సమయంలో వైద్యులు ఆయనను మరణించినట్లు ప్రకటించారు. ఈ ఘటనతో పోలీసు వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపారు. సహచర అధికారులు ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

# ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి

### జిల్లా గవర్నర్ లయన్ అమరనాథ్

నిజామాబాద్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర) : ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో సేవాభావాన్ని అలవర్చుకోవాలని జిల్లా గవర్నర్ లయన్ అమరనాథ్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని హోటల్ కపిల కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన (C.L.L.I) శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు రీజియన్‌లోని లయన్స్ క్లబ్‌లలో నూతనంగా చేరిన సభ్యులకు లయన్స్‌క్లబ్ నిర్వహిస్తున్న పలు అంశాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా ముఖ్యఅతిథిగా రెండవ ఉప గవర్నర్ డి.నర్సింహరాజు పాల్గొని ప్రసంగిస్తూ, ప్రపంచంలోనే సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్‌లు ముందున్నాయని, సేవే లక్ష్యంగా ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్‌లు పని చేస్తున్నాయని కొనియాడారు. లయనిజంలో కొత్తగా చేరుతున్న సభ్యులు నిస్వార్థంగా సేవలందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. లయన్స్ లాంటి స్వచ్ఛంద సంస్థల్లో చేరి సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఆత్మ సంతృప్తి కలుగుతుందని ఆయన అన్నారు. కొత్తగా లయనిజంలో చేరిన సభ్యుల ద్వారా లయన్స్ సేవలు మరింత విస్తృతమవుతాయన్నారు. అదే విధంగా జిల్లా రీజియన్ చైర్‌పర్సన్ సిహెచ్.ఉదయసూర్య భగవాన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో సేవాతత్వం కలిగి ఉండాలని, సేవే లక్ష్యంగా పని చేయాలని లయన్స్ సభ్యులకు సూచించారు. అనంతరం పాల్గొన్న సభ్యులకు ప్రసంశపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా జీఎస్టీ కో ఆర్డినేటర్ రామనోహార్, జీఎల్టీ కో ఆర్డినేటర్ టి.పద్మావతి,నిజామాబాదు రీజియన్ చైర్మెన్ సూర్యభగవాన్, కో ఆర్డినేటర్ నాగేశ్వరరావు,జిల్లా చైర్మెన్ డి.యాదగిరి,జోన్ చైర్మెన్ నర్సింహరావు,రీజియన్ పీఆర్వో చింతల గంగాదాస్ పాల్గొన్నారు.



# మరింత మెరుగైన సేవలు అందిస్తాం

### వైద్యులు మల్లేష్ గంప

### ఘనంగా సిటీ న్యూరో ఆసుపత్రి 5 వ వార్షికోత్సవం

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 01,(విజన్ ఆంధ్ర) : జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని సిటీ న్యూరో ఆసుపత్రి వైద్యులు మల్లేష్ గంప తెలిపారు. శనివారం సిటీ న్యూరో ఆసుపత్రి నాల్గవ వార్షికోత్సవం పూర్తి చేసుకొని 5 వ వార్షికోత్సవం లోకి అడుగు పెట్టిన శుభ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు,సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఆసుపత్రి ని సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా వైద్యులు మల్లేష్ గంప,మేనేజ్మెంట్ ప్రతినిధులు పిన్న ప్రశాంత్,పిన్న ప్రదీప్, గుండ అజయ్ కుమార్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా ప్రజలే కాకుండా పక్క జిల్లాల తో పాటు పక్క రాష్ట్రం లోని ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన న్యూరో సేవలు అందించడం జరుగుతోందని అన్నారు. పక్షవాతం వచ్చిన వ్యక్తిని







నాలుగున్నర గంటల లోపు ఆసుపత్రికి తీసుకొస్తే త్రో%శీ%బోలైసిస్ అనే ఇంజక్షన్ ఇచ్చి చాలా మందిని కాపడడం జరిగిందన్నారు. అంతేకాకుండా నరాల సంబంధిత వ్యాధుల చికిత్సకు హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లకుండా మంచిర్యాల పట్టణంలోని సిటీ న్యూరో ఆసుపత్రి లోనే తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.ఎప్పటిలాగే మీ ఆధారాబి మానాభిమానాలు కొనసాగించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశం మెచ్చిన నాయకుడు, రాష్ట్ర ప్రజా సేవకుడు నారా చంద్రబాబు నాయుడు

### ఉప సర్పంచ్ బత్తల సురేంద్ర నాయుడు

ఐరాల, నవంబర్ 01 (విజన్ ఆంధ్ర) : భారతదేశం మెచ్చిన నాయకుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజా సేవకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఉపసర్పంచ్ బత్తల సురేందర్ నాయుడు కొనియాడారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమాన్ని శనివారం పొలకల పంచాయతీ రామన్నపల్లి నందు ఉపసర్పంచ్ బత్తల సురేందర్ నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణమూర్తులు వృద్ధులకు, వికలాంగులకు, డబ్బు కళాకారులకు, వితంతువు, ఒంటరి మహిళలకు, పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బత్తలసురేందర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రంలో పేద ధనికులు అనే తేడా లేకుండా ఆయన నిద్రాహారాలు మాని ప్రజా సేవకుకృషి చేస్తున్నారని అలాంటి వ్యక్తికి మనమంతా రుణపడి ఉంటామని ఆయన కోరారు. చెప్పిన మాటకు కట్టుబడిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమేనని మరి గుర్తుంచుకోవాల్సిన అవసరం మనకు ఎంతో ఉందని ఆయన కొనియాడారు. ఇలాంటి ప్రజా సేవకుడైన నారా చంద్రబాబు నాయుడు మనకు దొరకడం మనం చేసుకున్న అదృష్టమని ఆయన పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని 2029వ



సంవత్సరంలో జరుగు శాసనసభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల గెలిపించి బాధ్యత మన అందరిపై ఆధారపడి ఉందని ఆయన అన్నారు. అసెంబ్లీ స్థానాలుతో పాటు పార్లమెంటు స్థానాన్ని కూడా తెలుగుదేశం పార్టీని కలిసి చేసుకోవాలని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త అభిమానులు నాయకులు కృషి చేయవలసిన అవసరం పై ఆధారపడి ఉందని ఆయన కొనియాడారు.

## స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జితేంద్ర నాథ్



అల్వాల్, విజన్ ఆంధ్ర నవంబర్ 1: జలమండలి అధికారులతో కలిసి శనివారం మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ జితేంద్ర నాథ్ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఓల్డ్ అల్వాల్ మెయిన్ రోడ్ నుంచి లయోలా కళాశాల వరకూ నూతనంగా చేపడుతున్న ఈ పనులను ఆయన పరిశీలించారు. ఈ పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ జితేంద్ర నాథ్ అధికారులు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు

### బోథ్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో... పిప్పల్దరి గ్రామంలో...

# ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రత్యేక శీతకాల శిబిరం

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్.– యూనిట్ II ఆధ్వర్యంలో ప్రత్యేక శీతాకాల శిబిరం ను పిప్పలదరి గ్రామంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి శంకర్ గ్రామ మాజీ సర్పంచ్ బి శ్రీధర్ రెడ్డి , మండల విద్యాధికారి హుస్సేన్ , లెక్చరర్లు ప్రసాద్ , నవీన్ రెడ్డి ఎన్.ఎస్.ఎస్.యూనిట్ –II ప్రోగ్రాం ఆఫీసర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శంకర్ మాట్లాడుతూ... ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 7 రోజులు పిప్పలదరి గ్రామంలో విద్యార్థులు ప్రజలకు మూఢనమ్మకాల పైన మరియు పరిసరాల పరిశుభ్రత పైన, డిజిటల్ మోసాల పైన, గంజాయి వాడడం వల్ల కలిగే నష్టాల గురించి, అంటువ్యాధుల పైన, ప్రజలను చైతన్యవంతులు చేయాలని ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు చెప్పడం జరిగింది...

గ్రామ మాజీ సర్పంచ్ బి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.... ఎన్ఎస్ఎస్




ప్రత్యేక శీతాకాలం శిబిరాన్ని మా గ్రామంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు ప్రజలతో మమేకమై ప్రజలను చైతన్యవంతులను చేయవలసిందిగా ఈ సందర్భంగా విద్యార్థులను కోరడం జరిగింది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నగేష్ 7 రోజులు నిర్వహించే కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొనడం జరిగింది

# నష్టపోయిన రైతులకు ధైర్యం చెప్పండి

**- హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి..**

**- రైతులు అధర్యపడొద్దు ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుంది..**

చిగురుమామిడి,నవంబర్01 (విజన్ ఆంధ్ర):వర్షాలతో నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు.శనివారం రేకొండ,వరదలతో నష్టపోయిన గ్రామాల్లో ప్రజలు,రైతుల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి అన్ని రైతులను,వివిధ రకాలుగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు అధికార యంత్రాంగంతో చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.అధికారుల తో యుద్ధ ప్రాతిపదికన గ్రామాల్లో సర్వేలు చేయిస్తున్నారని అన్నారు.ప్రజా ప్రతినిధులు ఆపదలో ఉన్న వారికి ధైర్యం చెప్పండి కానీ అధైర్యపరచవద్దు. హుస్నాబాద్ ప్రాంతంలో వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.జరిగిన విపత్తు నష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఏరియల్ సర్వే చేయించారన్నారు. ప్రజా ప్రతినిధులు రైతుల వద్దకు వెళ్లి వాలంటీర్లుగా ధైర్యం చెబుతూ పనిచేయాలన్నారు.

బాధిత రైతులను గుర్తించి ఎకరాకు 10వేల రూపాయలు,మృతుల కుటుంబాలకు 10లక్షల ఎక్స్ గ్రేషియా,పొలంలో ఇసుక మేటలను తొలగించేందుకు ఎకరాకు లక్ష రూపాయలు,ఇండ్లు మునిగిపోయిన వారికి 15వేలు,గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు




మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు.ఈ ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గీకూరు రవీందర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం అనేది చాలా బాధాకరం అయినప్పటికీ వర్షాలు వరదలతో నష్టపోయిన రైతులను కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు.రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులను ఆదుకునేందుకు సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఎప్పటికప్పుడు తన వంతు కృషి చేస్తున్నారన్నారు.రాజకీయ పబ్బం గడుపుకునేందుకే బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో ఇబ్బందుల్లో ఉన్న రైతుల వద్దకు వచ్చి రాజకీయం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.10సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులు వడగండ్ల వర్షాలతో నష్టపోతే ఒక్క రూపాయి కూడా ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిటిమల రవీందర్,జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పూదరి వేణుగోపాల్,గాదెపాక సునీల్,రెంటాల లావణ్య,ఎనగందుల లక్ష్మణ్,పోతరవేణి, శివాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నేను వాళ్ల, వీళ్ల బాణాన్ని కాదు.. తెలంగాణ ప్రజల బాణాన్ని

**జనం బాట పూర్తైన తర్వాత మా కార్యాచరణ ప్రకటిస్తాం.**

**ప్రజల సమస్యలు తీర్చటమే , నా లక్ష్యం.**

**జాగృతి జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 01 (విజన్ ఆంధ్ర) : జాగృతి జనంబాటలో కార్యక్రమంలో కరీంనగర్ ఒక హోటల్లో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత. మీడియా సమావేశం నిర్వహించి మీడియాతో మాట్లాడారు....తెలంగాణ రాష్ట్రంలో కచ్చితంగా రాజకీయ శూన్యత ఉందన్నారు. కొన్ని పార్టీలను నమ్ముకొని దగాపడ్డం, అని ప్రజలు నాతో చెబుతున్నారు. గుర్తు చేశారు. జాగృతి మా ప్రాధాన్యం ప్రజల సమస్యలపై పోరాటం చేయడానికి సమస్యలపై ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్నాయని ప్రజలను పట్టించుకునే రాజకీయ పార్టీలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుపానుతో రైతులు నష్టపోయారు. వరంగల్ నగరమంతా నీటి మునిగింది. రాజకీయ పార్టీలు ప్రతిపక్షాలు ప్రశ్నించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయని ఆమె ఎద్దేవా చేశారు. జాగృతి పోరాటం చేస్తాం. ప్రజల తరఫున కొట్లాడుతామని తెలిపారు. జాగృతి రాజకీయ వేదికే. మేము చాలా సందర్భాల్లో వెల్లడించామని ఆమె అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేయాల్సినంత పోరాటం చెయ్యలేదని ఆమె మండిపడ్డారు. రైతు చట్టాల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ... లేబర్ చట్టాల గురించి మాట్లాడలేదు.రైతు చట్టాలు మారాయి. కార్మికులకు అన్యాయం చేసే చట్టాల విషయంలో మార్పు రాలేదని విమర్శించారు. కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ కోసం వెయ్యి కోట్లు కేటాయించారు.హైదరాబాద్ తో ధీటుగా వరంగల్, కరీంనగర్ ఎదగాలని అప్పటి ప్రభుత్వం అనుకుంది. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధిని గాలికి వదిలేశారు. ఇక్కడ కనీసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదు. డైరెక్ట్‌గా మానేరులోకి డ్రైనేజీ వాటర్ ను డంప్ చేస్తున్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ విషయంలో బీజేపీ ఏం చేస్తుందని ప్రశ్నించారు. కరీంనగర్ లో వంతెన కు పక్కన ఉన్న పెండింగ్ బ్రిడ్జి మధ్య పందులు త తిరుగుతున్నాయని హెద్దేవ చేశారు .ఐటీ టవర్ లో కంపెనీలు పారిపోయాయి. మంత్రి శ్రీధర్ బాబు దీనిపై దృష్టి పెట్టాలి. అని ఆమె సూచించారు. శ్రీ వర్షిత మరణం, మరో అబ్బాయి సూసైడ్ అటెంప్ట్, మహిళల హాస్టల్ లో సిసీ కెమెరాలు పెట్టిన సంఘటనలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రజలకు తెలియజేయాలని ఆమె డిమాండ్ చేశారు.కరీంనగర్ లో ఎయిర్ పోర్ట్ గురించి కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు, ప్రతిపక్షాలు ఎందుకు మాట్లాడాలని లేదని ఆరోపించారు. నిజామాబాద్ లో 800 ఎకరాలను మేము సేకరించి ఎయిర్ పోర్ట్ కోసం ప్రయత్నం చేశాం. అని ఆమె గుర్తు చేశారు. వరంగల్ లో ఎయిర్ పోర్ట్ దాదాపు రానుంది. కరీంనగర్ లో మాత్రం ఎయిర్ పోర్ట్ కోసం ఎవరు?. మాట్లాడలేదని ప్రశ్నించారు. కరీంనగర్ నుండి తిరుపతి, ముంబై, షిర్డికి ట్రైన్లు నడపాలి. గతంలో ఆయా ప్రాంతాలకు ట్రైన్లు నడిచేవి అని ఆమె గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లాలో గ్రానైట్ మాఫియా నుంచి మనం సహజవనరులను కాపాడుకోవాలి. అని ఆమె సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఫైన్లు వేశారు. ఆ తర్వాత అందరూ సైలెంట్ అయ్యారు. ఆమె గుర్తు చేశారు.గ్రానైట్ మాఫియాకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వాళ్లను హింసించారు. అని ఆమె తెలిపారు.ఇప్పుడు నాకు ఏ బంధాలు లేవు. గ్రానైట్ మాఫియా మీద పోరాటం చేస్తాం.గవర్నమెంట్ ఇచ్చిన పర్మిషన్ కన్నా ఎక్కువ తవ్వుకుంటూ పర్యావరణాన్ని పాడుచేస్తున్నారు. అని జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత వెల్లడించారు.

# ముస్లిం స్మశాన వాటికలో వీధి దీపాల కోసం ఏర్పాటుచేస్తున్న స్తంభాల పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



హైదరాబాద్ నవంబర్ 1( విజన్ఆంధ్ర ప్రతినిధి) : 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ముస్లిం స్మశాన వాటికలో వీధి దీపాల కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇరవై సిమెంట్ స్తంభాలు అమర్చే పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ ప్రజల భద్రత మరియు సౌకర్యం కోసం డివిజన్ పరిధిలో ఉన్న డార్క్ స్పాట్లను గుర్తించి వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముస్లిం గ్రేవ్ యార్డ్ లో మొత్తం ఇరవై స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో వాటికి లైట్స్ ను అమర్చి గ్రేవ్ యార్డ్ లో వెలుగులు విరజిమ్మెల చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీధిలైట్లు ఏర్పాటుతో చీకటి ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు కూడా జరగకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో గ్రేవియార్డ్ జనరల్ సెక్రటరీ షౌకత్ అలీ మున్నా, చిన్న ఖాజా, ఖాజా మియా, షేక్ గౌస్, ఫిరోజ్, మహమ్మద్ గౌస్, ఖలీమ్, మహేష్, రాజు గౌడ్, గ్రేవీ యార్డ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలు..



ఇల్లందు, నవంబర్1 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు ఏరియా జీఎం కార్యాలయంలో ఈ రోజు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం శ్రీ వి.కృష్ణయ్య తెలిపారు. అక్టోబర్-2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 5.00 లక్షల టన్నులకు గాను 1.81 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 36 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.38 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.57 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.10, ఇల్లందు ఏరియా లో మొత్తం 2.05 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. అక్టోబర్ నెలలో 11 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేట0చిన వార్షిక బొగ్గు లక్ష్యం 23.83 లక్షల టన్నులకు గాను 14.35 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 60% ఉన్నాము. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు అని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో విచారకు వచ్చిన అధికారులు



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్.సి) నవంబర్ 2 :- నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గంలోని నఖాస్ గల్లీలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో క్రీడా కారులకు మరియు సమీపంలోని శ్రీ నిమిషాంబ దేవి ఆలయం భక్తులకు తీవ్ర నీటి ఏడ్డది ఉన్నందున జిల్లా కలెక్టర్ కు ఫర్యాదు చేయగా శుక్రవారం రోజు డివిజనల్ ఇంజనీర్ మరియు బాల్కొండ ప్రాంత అసిస్టెంట్ ఇంజనీర్ బాగుల వెంకటేష్ బాల్కొండ మేజర్ గ్రామ పంచా యతీ కార్యదర్శి జి. రజనీకాంత్ రెడ్డి బాల్కొండకు వచ్చి విచారణ చేసారు. బాల్కొండ మండల కేంద్రంలోని నఖాస్ గల్లిలో క్రీడా ప్రాంగణంలో

క్రీడా కారులకు (24) గంటల పాటు త్రాగునీటీ కోసం బోర్ భావితో పాటు మినీ వాటర్ ట్యాంక్ అవసరం ఉందని అక్టోబర్ 27 తేదీన ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి విచారణ చేయగా నఖాస్ సంఘానికి చెందిన బి.ఆర్. నరసింగ్ రావు, బి. నరేష్ మంచినీటి సమస్యను ఇంజనీరింగ్ అధికారులకు నీటి ఏడ్డడి గురించి వివరించారు.తెలంగాణలో మిషన్ భగీరత పథకం వచ్చిన తర్వాత బోర్ వెల్ వేయడం లేదని

క్రీడా కారులకు, స్థానిక ప్రజలకు (24) గంటల పాటు మంచినీరు కావాలంటే స్థానిక శాసనసభ్యులు లేదా పార్లమెంట్ సభ్యులను విజ్ఞప్తులు చేసుకుంటే వారి ప్రత్యేక నిధులతో బోర్ వెల్ తో పాటు మినీ వాటర్ ట్యాంక్ అవుతుందని విచారణ అధికారులు వివరించారు.

### ఏం. పి - ఏం. ఎల్. ఏ మా సమస్యలు తీర్చండి.

బాల్కొండ మండల కేంద్రంలోని నఖాస్ గల్లీలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో క్రీడా కారులకు మరియు సమీపంలోని శ్రీ నిమిషాంబ దేవి ఆలయం భక్తులకు (24) గంటల పాటు త్రాగునీటీ కోసం బోర్ భావితో పాటు మినీ వాటర్ ట్యాంక్ అవసరం ఉందని నిజామాబాదు మాజి రీజినల్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు,సీనియర్ క్రీడాకారులు శ్రీకాంత్,బి.నరేష్ కుమార్,కమల్ని,తీష్ కుమార్, మహమ్మద్ అక్షర్, బాల్కొండ నఖాస్ సంఘానికి చెందిన బి. గంగాధర్, బి. సత్యనారాయణ, సంయుక్తంగా బాల్కొండ శాసనసభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు మరియు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు క్రీడా ప్రాంగణంలో (24) గంటల పాటు

మంచినీరు అందుబాటులో ఉంచే విదంగా బోర్ భావి తో పాటు మినీ వాటర్ ట్యాంక్ మ%శీ%జూరి చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు.

# దేశ గౌరవాన్ని అగౌరపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై తాహసిల్దార్ వినతి పత్రం



నిర్మల్ నవంబర్ 1 విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి

భారత దేశ గౌరవన్ని అవమానపరిచేలా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు పాకిస్తాన్ భారత్ పై దాడి చేసిన,భారత్ ప్రతిస్పందించలేదు" అనే వ్యాఖ్యలు... భారత దేశ గౌరవాన్ని అప్రతిష్ట పాలు చేసే విధంగా,మన సైనికుల త్యాగాన్ని అపహాస్యం చేసే విధంగా ఉన్నాయని,దీనికి నిరసనగా నిర్మల్ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకర సాయి, సీనియర్ నాయకులు మెడిసమ్మ రాజు, ఆడెపు సుధాకర్, సాదం అరవింద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిశాల అర్జున్,పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొండజి శ్రావణ్, జైలలింగం, ఉపాధ్యక్షుడు, వడ్నాల రాజు, కార్యదర్శిలు నాగేందర్ పాండే, కందుల రవి, కౌన్సిలర్ ఎడిపల్లి నరేందర్, నరేంద్ర నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సోయా కొనుగోళ్లపై రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



నిర్మల్ నవంబర్ 1 విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి : సోయా పంటను ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం ప్రకారం కొనుగోలు చేస్తామని, రైతులు ఆ ప్రమాణాలకు అనుగుణంగా పంటను మార్కెట్ యార్డుకు తీసుకురావాలని సూచించారు.

మండల స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు టోకెన్లు జారీ చేస్తున్నారని, ఆ టోకెన్ల ప్రకారం నిర్ణయించిన తేదీల్లోనే రైతులు తమ పంటను తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా, పారదర్శకంగా జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని సోయా పంటను మొత్తంగా కొనుగోలు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పంట కొనుగోళ్లపై తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మెదక్ జిల్లా ట్రాన్స్కో డీఈ

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 1 : మెదక్ జిల్లా ట్రాన్స్కో డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న పెద్ద తిమింగలంఏసీబీ వలలో పడింది ఎన్ని దాడులు చేసిన ప్రభుత్వ అధికారులు మారడం లేదు.స్థానిక ప్రభుత్వంలో స్థానిక ప్రభుత్వంలో అధికారులు విచ్చలవిడిగా లంచాలకు అలవాటు పడ్డారు. ముఖ్యమంత్రి గారు వెంటనే దీనిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. లంచం తీసుకున్న అధికారిని సస్పెండ్ కాదు డిస్మిస్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.. ఏసీబీ అధికారులు వెంటనే స్పందిస్తున్నారని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ లో డివిజనల్ ఇంజినీర్ గా పనిచేస్తూ.. గౌరవ ప్రదమైన జీతం తీసుకుంటూ.. లంచానికి మరిగిన అవినీతి తిమింగళాన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు. వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా..పాపన్నపేట మండలం సీతానగర్ తండాకు చెందిన పాపగారి భాస్కర్.. ఆయన తల్లి పేరిట ఉన్న పౌల్ట్రీ ఫాం కోసం 25 కేవీఏ ట్రాన్స్ఫుర్మర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నాడు. ట్రాన్స్ ఫార్మర్ సాంక్షన్ కు డివిజనల్ ఇంజినీర్ (డీఈ) షేక్ షరీఫ్ చాంద్ భాషా దీనికి తనకు డబ్బులు చెల్లించాల్సిందే అని రూ.30 వేలు లంచం డిమాండ్ చేశాడు.డబ్బులు ఇవ్వకపోతే ఇవ్వకపోతే పని అయ్యేలా లేదని కొద్ది రోజుల ముందు రూ.9 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా చెల్లించాడు.

మిగతా డబ్బులు కావాలని డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు బాధితుడుపాపగారిభాస్కర్. తాము చెప్పినట్లుగా క్యాష్ ను డీఈకి ఇవ్వాల్సిందిగా చెప్పిన అధికారులు. రూ.21వేలుతీసుకుంటుండగా రైడ్ చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ రైడ్ లో అధికారులు 21 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకుని బాధితునికి తిరిగి ఇచ్చేశారు. డీ.ఈ చాంద్ భాషా పైన కేసు నమోదు చేశారు.


# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

## వల్లాల నవీన్ యాదవ్ విజయానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నేతల పిలుపు



జూబ్లీహిల్స్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ఊపందుకుంది. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుంటూ, పార్టీ కలపత్రాలను పంచుతూ, కాంగ్రెస్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. "రాహుల్ గాంధీ ఆలోచనలకు అండగా నిలబడి, జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం నవీన్ యాదవ్ కి ఓటు వేయాలి" అని కొలన్ హనుమంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు జేమ్స్ , శ్రావణ్ , సంజీవ్ రెడ్డి , అలాగే డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జకీర్ (131), శివకుమార్ (127), సంతోష్ (129), పండరి (128), గణేష్ (126), లయకు (125) పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారంలో నిమగ్నమయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజల్లో విశేష స్పందనను రాబడుతోంది.

## ప్రమాదవశాత్తు చేపల వలల్లో చిక్కుకుని వ్యక్తి మృతి



నిర్మల్, నవంబర్ 1. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన పడిగేలా పోషన్న S/o పోషులు, వయస్సు. 55 సంవత్సరాలు, కులం. గూండ్ల వృత్తి. చేపలు పట్టుట వద్యాల్ గ్రామ శివారులో గల వాగు వద్ద చేపలు పట్టుటకు వెళ్ళి ప్రమాదవసత్తు చేపల వల కాలుకు చుట్టుకొని నీటిలో మునిగి ఊపిరాడక చనిపోయినాడు, మృతిని భార్య పడిగేల నర్సవ్వ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రమదానం కార్యక్రమం

గంభీరావుపేట నవంబర్ 1 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రమదానం కార్యక్రమ%శీ% ను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాక. ధర్మపురి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కళాశాల బొటానికల్ గార్డెన్ లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి గడ్డిని పారాలతో చెక్కి శుభ్రపరచారు కళాశాల ఆవరణ ను పరిశుభ్రంగా ఉంచుకొనుట మన యొక్క బాధ్యత అని ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎస్ కోఆర్డినేటర్ ఆంజనేయులు, డబ్ల్యు ఈ సి కోఆర్డినేటర్ వి వాణి టాస్క్ కోఆర్డినేటర్ జే శ్రావణ్ కుమార్, అధ్యాపకులు ఆదివిష్ణు, మనోహర్, కృష్ణ ప్రసాద్, మహేష్, జగన్నాథం,దీపిక, రమ్య, రవీందర్ అధ్యాపకేతర బృందం ఆసిఫా, రజియా, జ్యోతి,రవి విద్యార్థులు పాల్గొన్నారు.



# జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిసరాల్లో శ్రమదానం

**-పిచ్చి మొక్కల తొలగింపుతో శుభ్రత, క్రీడా వాతావరణం సృష్టించిన పోలీసులు**

**జీడిమెట్ల పోలీసుల శ్రమదానం**

**-శుభ్రతతో మెరిసిన స్టేషన్ ఆవరణం**

**"సీఐ గడ్డం ఆధ్వర్యంలో శుభ్రతా కార్యక్రమం**

**-క్రీడా మైదానాలతో కొత్త రూపు"**




కుత్బుల్లాపూర్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): సేవాభావంతో ముందుకు సాగిన జీడిమెట్ల పోలీస్ సిబ్బంది ఆదర్శప్రాయంగా శ్రమదానం చేపట్టారు. శనివారం ఉదయం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో కొన్ని నెలలుగా పిచ్చి మొక్కలతో నిండిపోయిన ప్రదేశాన్ని పూర్తిగా శుభ్రం చేశారు. సిబ్బంది అందరూ కలిసికట్టుగా శ్రమించి దాదాపు మూడు ట్రక్కుల చెత్తను తొలగించి స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, "పోలీస్ స్టేషన్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. శుభ్రమైన వాతావరణం మనసుకూ, శరీరానికీ ఉల్లాసం ఇస్తుంది అని తెలిపారు. సిబ్బంది అందరూ సమిష్టిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకం" అని అన్నారు. శ్రమదానం అనంతరం ఖాళీ ప్రదేశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు టెన్నిస్, వాలీబాల్ కోర్టులు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. క్రీడల ద్వారా పోలీస్ సిబ్బందిలో శారీరక దారుఢ్యంతో పాటు టీమ్ స్పిరిట్ పెరుగుతుందని ఆయన అన్నారు. దీనిని చూసిన స్థానికులు కూడా జీడిమెట్ల పోలీస్ సిబ్బంది నీ అభినందిస్తూ, పోలీస్ స్టేషన్ అభివృద్ధి పట్ల చూపిన శ్రద్ధ ప్రశంసనీయమని తెలిపారు.

# ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోండి

## నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు

నేలకొండపల్లి నవంబర్ 1 విజన్ ఆంధ్ర ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ రైతులందరు కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని కోరారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్ర మంత్రి శ్రీనివాసరెడ్డి. సహకారంతో రైతులు పండించిన పంటలను దళారులకు అన్ని మోసపోకుండా మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేస్తుందని ఆయన చెప్పారు. రైతులు దళారులకు తాము పండించిన ఉత్పత్తులను అమ్మి మోసపోకూడదని ఉద్దేశంతోనే ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. దళారులకు అమ్మితే కొంతమంది ఐపి పెట్టవచ్చు. కొందరు రైతులకు సకాలంలో డబ్బులు ఇవ్వకపోవచ్చు. తూకాలలో మోసం చేయవచ్చు. అని నేరుగా ప్రభుత్వమే రైతులకు ఉత్పత్తులను కొనుగోలు చేసి వారం పది రోజులలో రైతులకు రావాల్సిన డబ్బులను రైతుల ఖాతాలో వేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి రాధ. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నెల్లూరి భద్రయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య. నేలకొండపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, రాంబాబ్కర్, కృష్ణ,వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటీ కార్యదర్శి స్వామి, నేలకొండపల్లి వ్యవసాయ విస్తీర్ణాధికారి అరవింద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

**- అతివృష్టితో రైతులు నష్టపోతే మొసలి కన్నీరు కారుస్తూ రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు**

**-కొనుగోలు సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్..**



చిగురుమామిడి,నవంబర్01 (విజన్ ఆంధ్ర):తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసి చేతికి రావలసిన పంటలను రైతులు నష్టపోతే వారిని ఓదార్చాల్సింది పోయి మొసలి కన్నీరు కారుస్తూ బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,చిన్నముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్ ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను,నష్టపోయిన వరి పంటలను సందర్శించిన అనంతరం పూదరి వేణుగోపాల్ గౌడ్ మీడియాతో మాట్లాడారు..వర్షాలతో నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని,సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాల ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.అధికారులతో యుద్ధ ప్రాతిపదికన గ్రామాల్లో సర్వేలు చేయించి బాధిత రైతులను గుర్తించి ఎకరాకు 10వేల రూపాయలు,మృతుల కుటుంబాలకు 10లక్షల ఎక్స్ గ్రేషియా, పొలంలో ఇసుక మేటలను తొలగించేందుకు ఎకరాకు లక్ష రూపాయలు, ఇండ్లు మునిగిపోయిన వారికి 15వేలు, గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు.రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులను ఆదుకునేందుకు సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఎప్పటికప్పుడు తన వంతు కృషి చేస్తున్నారని చెప్పారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకే బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో ఇబ్బందుల్లో ఉన్న రైతుల వద్దకు వచ్చి రాజకీయం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులు వడగండ్ల వర్షాలతో నష్టపోతే ఒక్క రూపాయి కూడా ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గజ్జెల రాములు,అందే సురేష్, నాయకులు పైడిపల్లి సతీష్,జిల్లెల శ్రీనివాస్,దొబ్బల మధు,తదితరులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

### పొంగులేటి, మాల్‌రెడ్డి రామ్‌రెడ్డితో కలిసి జనం మధ్యకెళ్లిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున స్టార్ క్యాంపెయినర్‌గా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మాల్‌రెడ్డి రామ్‌రెడ్డి తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శనివారం ప్రజల్లోకి వెళ్లి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని, కాంగ్రెస్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ కి మద్దతు ఇవ్వాలని కోరుతూ ప్రచార పత్రాలను పంపిణీ చేశారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రచారం వేగం పుంజుకోవడంతో పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

## పిల్లలకు టీకాలు వేయించుకోవాలి



### - హెల్త్ సూపర్వైజర్ చౌహాన్ చరణ్ దాస్

గాదిగూడ, నవంబర్ 01(విజన్ ఆంధ్ర ): పిల్లలు పుట్టిన రోజు నుండి టీకాలు వేయాలని వెయ్యాలని హెల్త్ సూపర్వైజర్ చౌహాన్ చరణ్ దాస్ అన్నారు. శనివారం నార్మల్ మండల కేంద్రంలోని ఎంపల్లి తాండాలో ఇమ్యునైజేషన్ కార్యక్రమం నిర్వహించారు.మీ పిల్లల అభివృద్ధిలో వారి రోగనిరోధక నుండి ఎక్కువ నేర్చుకునే సమయం ఉందని తల్లిదండ్రులను సూచించారు. ప్రారంభ వ్యాధి నిరోధిక టీకాలు పిల్లలు చాలా అనారోగ్యానికి గురి చేసే సూక్ష్మక్రిములకు గురికాకముందే రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయ పడతాయని తెలిపారు.వ్యాక్సిన్లతో ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చు అని అన్నారు. టీకాలు వేయించడంలో ప్రతి కుటుంబ సభ్యులు బాధ్యతగా తీసుకోవాలని కోరారు.ఆరోగ్యశాఖ సూచనల మేరకు ప్రతి బుధవారం జరిగే ఇమ్యునైజేషన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఎన్ఎం శ్యాముక, ఆశ కార్యకర్త జెఅర్ వందన,గ్రామస్తులు తల్లితండ్రులు పాల్గొన్నారు

# తెలంగాణలో బహుజన రాజ్యం రావడం ఖాయం

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తుప్పతి బిక్షపతి కురుమ



గజ్వేల్ నియోజకవర్గం, 01 నవంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : బీసీలు ఏకమైతేనే తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారం సాధ్యమవుతుందని సిద్దిపేట జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తుప్పతి బిక్షపతి కురుమ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో శనివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఏర్పాటు చేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. తనపై నమ్మకంతో సిద్దిపేట జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగిందని, గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ప్రజా సేవ చేసిన నాకు పార్టీలో కొంతమంది నాయకులు ఇబ్బందులు సృష్టించి పార్టీకి దూరం చేయడం జరిగిందన్నారు. నేను చేసిన సేవలను గుర్తించి నాకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, తీన్మార్ మల్లన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తెలంగాణ బిసి యువకులు, ప్రజలు, మేధావులు తెలంగాణ రాష్ట్రాధికార పార్టీ వైపు చూస్తున్నారని, ఇప్పటికే పార్టీలో చేరికలు భారీగా జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధిక స్థానాల్లో విజయం సాధిస్తామని బీమా వ్యక్తం చేశారు. 2028 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలో రావడానికి నాయకులు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు. అందరూ కష్టపడి పనిచేయడం వలన రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ విజయకేతనం ఎగరవేస్తామని, బిజెపి, బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పే ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని అన్నారు. వివిధ పార్టీలో ఉన్న బీసీ నాయకులంతా ఏకమై తీన్మార్ మల్లన్నకు మద్దతు ఇవ్వాలని కోరుచున్నామన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### -హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

వేములవాడ ఆర్ సి నవంబర్ 01 (విజన్ ఆంధ్ర) జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మండలం హన్మాజీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

వేములవాడ మండలం హన్మాజీపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది రిజిస్టర్లు తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యా బోధనను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

## శ్రీ మత్స్యగిరిగుట్టపై వైభవంగా ధ్వజారోహణం



యాదాద్రి నవంబర్ 01 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్టపైన స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నవంబర్ 1వ తేదీ శనివారం ఉ.8.00 గంటల నుండి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం, చతుస్థానార్చన, అగ్ని ప్రతిష్ఠ, ద్వారతోరణ ధ్వజకుంభ ఆరాధన, మూర్తి కుంభారాధన,నిత్యహోమాలు, పూర్ణాహుతి, (శేషవాహన సేవ) తదుపరి ఉ.11.00 గంటలకు ధ్వజారోహణం (గరుడముద్దలు), బలిహరణం, నివేదన, తీర్థప్రసాద గోష్టి నిర్వహించడమైనది. తదుపరి పాలకుర్తి కళాకారులచే ఒగ్గుడోలు, బోనాలకోలాటం కార్యక్రమం నిర్వహించారు పూజా కార్యక్రమాలలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి,ధర్మకర్తలు కొడితాల కరుణాకర్,బండి రవికుమార్, ఈతాప రాములు, అర్చకులు, సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు

# హలో మాల - చలో ఢిల్లీ..

### రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం.

### - జాతీయ మాల మహానాడు పొలిటి బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు..

రాయపోల్, నవంబర్ 01 శనివారం (విజన్ ఆంధ్ర) రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిటి బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్



భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ కాల్వ నరేష్, సిద్దిపేట జిల్లా మాల మహానాడు నాయకులు మండల యాదగిరి, పుట్ట రాజు,రాయపోల్ మండల అధ్యక్షులు సొక్కం స్వామి, నాయకులు కనకస్వామి, బొల్లం రాజేష్, రాంపల్లి స్వామి, తూర్పు శ్రావణ్, సొక్కం సుధాకర్,పుట్ట కరుణాకర్,రాంపల్లి లింగం,మన్నే సన్నీ,బ్యాగరి నవీన్, బాలకృష్ణ, విష్ణు, అజయ్, భారత్,రాజు, విక్రమ్, బైండ్ల నరేష్,గొల్లపల్లి ప్రేమ్ కుమార్, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు...

# కె.వి.ఆర్ లేఔట్ పార్క్ భూముల కబ్జాపై కఠిన చర్యలు తీసుకోవాలి



ఆకుల సతీష్ డిమాండ్

అధికార పార్టీ అండదండలతో పార్కులు కబ్జా

- 100 కోట్ల భూకబ్జాపై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పై తీవ్ర విమర్శలు

కుత్బుల్లాపూర్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర)బీ దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్‌లో ఉన్న కె.వి.ఆర్ లేఔట్‌లో పార్కుల భూముల కబ్జాపై మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. 2004లో 54 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న కె.వి.ఆర్ వెంచర్‌లో సుమారు పది పార్క్ స్థలాలను టీఆర్ఎస్ పాలన సమయంలో, స్థానిక ఎమ్మెల్సీ రాజు, ఆయన తమ్ముడు, కౌన్సిలర్ కృష్ణ అండతో నరేష్ అనే వ్యక్తి తన మిత్రులతో కలిసి అక్రమంగా కబ్జా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. దాదాపు ?100 కోట్ల విలువైన ఈ పార్క్ స్థలాలపై తప్పుడు పత్రాలు సృష్టించి, కె.వి. రామరాజు సంతకం ఫోర్జరీ చేసి, హైకోర్టు ఉత్తర్వుల పేరుతో రిజిస్ట్రేషన్లు జరిపారని తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, "ఇప్పటికే మేము ఫిర్యాదు చేసినప్పటికీ మున్సిపల్ అధికారులు నామమాత్రంగా కూల్చివేత చర్యలు మాత్రమే తీసుకున్నారని తీవ్రంగా విమర్శించారు. కానీ అసలు దోషులపై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు అని అన్నారు. 2024లో అక్రమ గేట్‌తో కాల్పులు జరిపిన నరేష్‌పై కేసు (737/2024) నమోదు అయినా, ఈ కబ్జా వ్యవహారంపై ఎమ్మెల్సీ రాజు, కౌన్సిలర్ కృష్ణ పాత్రను విచారించలేదు" అని మండిపడ్డారు. ఇక తాజాగా, అధికార పార్టీ నేతతో నరేష్ మళ్లీ చేతులు కలిపి కూల్చివేసిన పార్క్ స్థలాలను మళ్లీ అమ్మకాలు చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో అన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, పార్క్ భూములకు ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించాలని, కబ్జాదారులు, సహకారులు అయిన ఎమ్మెల్సీ రాజు, కృష్ణ పాత్రపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుకా మాత అమ్మవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ స్టేట్ సెక్రటరీ



సిద్దిపేట జిల్లా, 01 నవంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో వెలసిన శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని సి ఆర్ ఎం సర్వీసెస్ మ్యాన్ పవర్ సొల్యూషన్స్ అండ్ ఆర్చిస్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ కంపెనీ ప్రొప్రైటర్ పంజ చలం తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే గ్రామంలో విద్యాభ్యాసం పూర్తి చేయడం జరిగిందని, అమ్మవారి దయతో మ్యాన్ పవర్ రంగంలో సాఫ్ట్వేర్ సంస్థను ఏర్పాటు చేసుకొని పదిమందికి ఉపాధి కల్పిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని, అదేవిధంగా నాకు బుద్ధి తెలిసిన అప్పటినుండి అమ్మవారి సన్నిధిలో మొక్కులు చెల్లించుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందని కోరిన కోరికలను ఇచ్చే అమ్మవారిగా దర్శనమిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మొక్కులు చెల్లించుకున్న తర్వాత శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుమానంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, క్యాషియర్ కొంద్ర యాదగిరి, అధికం రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాగంగా గడపగడపకు ప్రచారం

నిర్వహించిన

నాగర్ కర్నూల్ జిల్లా

కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యు సి నాయకులు



అచ్చంపేట నవంబర్ 1 ( విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా శనివారం వినాయక నగర్ లో నాగర్ కర్నూలు జిల్లా సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ అచ్చంపేట తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ బల్మూర్ మండల అధ్యక్షులు చందు నాయక్ అచ్చంపేట మండలం ఉపాధ్యక్షులు మౌలానా సీనియర్ నాయకులు హనుమంతు తదితరులు కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు ఉప ఎన్నికల్లో భాగంగా వినాయక నగర్ కాలనీలో ఉమ్మరం ప్రచార నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించడం జరిగిందని నాయకులు మహబూబ్ అలీ తెలిపారు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీలను చేపట్ట పోయే పనులను కరపత్రాలను అందజేసి కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించినట్లు వారు తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలను చూసి నవీన్ యాదవ్ ను 50 వేల మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించినట్లు నాయకులు తెలిపారు అదేవిధంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి మండలం నుంచి పెద్ద మొత్తంలో నాయకులను కార్యకర్తలను ప్రచార నిమిత్తం వార్డులను అప్పగించడం జరిగింది నాయకులు కార్యకర్తలు ప్రచారంలో నిమగ్నమైనారు

# నేలకొండపల్లిపోలీస్ స్టేషన్లో నిర్మించిన సెక్టార్ హాల్ ప్రారంభోత్సవం

నేలకొండపల్లి నవంబర్ 1 విజన్ ఆంధ్ర ప్రతినిధి

నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో నూతనంగా నిర్మించిన సెక్టార్ హాల్ ను శనివారంప్రారంభించారు.నేలకొండపల్లి వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి20 23 నేలకొండపల్లి , శ్రీ కన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం అధ్యక్షులు కొత్త శారదా దేవి సంయుక్త సహకారాలతో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు , ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగురి హనుమంతరావు, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఖమ్మం బి తిరుపతిరెడ్డి, కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి సంజీవ్, ముదిగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్, మురళి, ఖమ్మం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి సంతోష్, హాలునిర్మాణానికిసహాయ సహకారాలు అందించిన ఆఫీసర్స్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షుడు డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు,20 23 నేలకొండపల్లి అధ్యక్షుడు బోనగిరి రామ శేషయ్య,శ్రీ కన్యకా పరమేశ్వరి అధ్యక్షుడు కొత్త శారద దేవి, షరాబు పవన్, కనమర్లపూడి శ్రీధర్, రేగూరి వాసవి, దోసపాటి చంద్రశేఖర్, కొత్త రమేష్, తెల్లాకుల అశోక్ జయశ్రీ, దోసపాటి ఉషారాణి, అత్తులూరి నాగలక్ష్మి, కొత్త కరుణ, కురువెళ్ళస్వాతి, వనిత భక్తరామ దాస్ అధ్యక్షులు కొత్త నవ్య 20 20 అధ్యక్షులు క్రాంతి కిరణ్ , వాసవి భవన అధ్యక్షులు మాటూరు సుబ్రహ్మణ్యం ఎర్ర నాగేశ్వరరావు వాసవి క్లబ్ సభ్యులు నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూస సీతారాములు , నెల్లూరు భద్రయ్య నేలకొండపల్లిఎస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా సౌకర్యార్థం సీసీ కెమెరాలకు రెండు మానిటర్లు పోలీస్ శాఖ వారు అడిగిన వెంటనే జిల్లా గవర్నర్ రెండు మానిటర్లు అతి త్వరలో పోలీస్ స్టేషన్ కి ఇస్తామని వాగ్దానం చేశారు.



# తానూర్ విద్యార్థులకు ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంపై అవగాహన




తానూర్, నవంబర్ 01 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ జూనియర్ కళాశాల, తానూర్, సైన్స్ (బైపిసి) విభాగం విద్యార్థులు మరియు అధ్యాపకులు విద్యా పర్యటనలో భాగంగా భైంసాలోని ఆరాధనా ఆయుర్వేద చికిత్సాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భన విద్యార్థులకు ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం యొక్క ప్రాముఖ్యత మరియు ఔషధ మొక్కల గురించి పూర్తి అవగాహన కల్పించింది.

–ప్రకృతి వైద్యంపై నిపుణుల వివరణ..

ఆరాధనా ఆయుర్వేద చికిత్సాలయంలోని డా. వేదాంత పాటిల్, డా. జూలీ, డా. సాయి కుమార్ నేతృత్వంలోని వైద్య బృందం విద్యార్థులకు స్వాగతం పలికింది. ప్రకృతిలో లభించే ఔషధ మొక్కలు మరియు చెట్ల ద్వారా వివిధ రకాల రోగాలను ఏ విధంగా నయం చేయవచ్చో, ఆయుర్వేద చికిత్స యొక్క పద్ధతులను వారు వివరంగా వివరించారు.

–ఔషధ గుణాలు, శాస్త్రీయ నామాల గురించి జ్ఞానం...

ఆయుర్వేద చికిత్సాలయం సందర్శనానంతరం, విద్యార్థులు భైంసాలోని వన క్షేత్రాన్ని సందర్శించారు, అక్కడ వారు అనేక రకాల ఔషధ వృక్షాలను ప్రత్యక్షంగా చూశారు, వృక్షశాస్త్రం యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ, చెట్ల శాస్త్రీయ నామాలు, వాటి ఔషధ గుణాల గురించి సమగ్రంగా తెలుసుకున్నారు, ఈ ప్రత్యక్ష అనుభవం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడింది, కళాశాల ప్రిన్సిపాల్ ఫణి రాజశేఖర్ మాట్లాడుతూ, ఇలాంటి అంశాలపై అవగాహన పెంచుకోవడం భవిష్యత్తులో విద్యార్థులకు ఉన్నత విద్య, వృత్తిపరమైన అవకాశాలకు ఎంతో ఉపయోగపడుతుందని, మార్గదర్శనం చేస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్రం అధ్యాపకులు లక్ష్మణ్, విజయ్, అనిత, సాయినాథ్ సహా పలువురు అధ్యాపకులు, సైన్స్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ విద్యా ,పర్యటన విద్యార్థులకు మంచి అనుభూతిని ఇవ్వడంతో పాటు, సైన్స్ పట్ల వారి ఆసక్తిని మరింత పెంచింది.

# హైడ్రా కూల్చినా ఆగని కబ్జాలు: పరికి చెరువు రక్షణకు కమిటీ డిమాండ్



కుత్బుల్లాపూర్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ మండలంలోని జగద్గిరిగుట్ట, ఎల్లమ్మ బండ, కూకట్పల్లి అల్విన్ కాలనీ పరిధిలో విస్తరించి ఉన్న పరికి చెరువు భవిష్యత్తు మరోసారి సవాల్ ఎదుర్కొంటోంది. చెరువును రక్షించాలనే ఉద్దేశంతో సంవత్సరాలుగా ఉద్యమిస్తున్న పరికి చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు శనివారం సమావేశమై, చెరువు మీద జరుగుతున్న కబ్జాలను నిలువరించాలని, హైడ్రా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఫిబ్రవరిలో కమిటీ వినతిపత్రం మేరకు హైడ్రా అధికారులు వచ్చి చెరువుపై అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేసినప్పటికీ, అదే ప్రదేశాల్లో మళ్లీ కొత్తగా నిర్మాణాలు పునఃప్రారంభమవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "హైడ్రా ఒకవైపు చెరువులను అభివృద్ధి చేస్తున్నప్పటికీ, పరికి చెరువు మాత్రం నిర్లక్ష్యం పాలవుతోంది అని పేర్కొన్నారు. ఇలాగే కొనసాగితే ఈ చెరువు ఆనవాళ్లు కూడా మాయం కావచ్చని" హెచ్చరించారు. చెరువుకు స్పష్టమైన సరిహద్దులను నిర్ణయించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అక్రమంగా భూమి ఆక్రమించి విక్రయాలు జరుపుతున్న కబ్జాదారులపై పిడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే, మరలా వినతిపత్రం సమర్పించడమే కాకుండా ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టనున్నట్లు కమిటీ ప్రకటించింది. ఈ సమావేశంలో పరికి చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఉమా మహేష్, సభ్యులు సాయి పంతులు, పవన్, ప్రవీణ్, బాబు, సహదేవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి లో ఆర్టీఐ పై నిర్లక్ష్యం

## – ప్రజల హక్కులు పక్కన పెట్టిన అధికారులు

తుంగతుర్తి, నవంబర్ 1( విజన్ ఆంధ్ర ) తుంగతుర్తి మండలంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ )పట్ల ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలకు తమకు సంబంధించిన ప్రభుత్వ సమాచారాన్ని అందించే హక్కు ఉన్నప్పటికీ, చాలా శాఖల అధికారులు ఆర్టీఐ చట్టాన్ని అమలు చేయడంలో ఆసక్తి చూపడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, రెవెన్యూ, వ్యవసాయ, విద్య, గ్రామాభివృద్ధి శాఖల ఆఫీసుల్లో ఆర్టీఐ సమాచార బోర్డులు కనిపించడంలేదు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి కార్యాలయంలో ప్రజలకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత కలిగిన అధికారుల పేర్లు, హోదాలు, సంప్రదింపు వివరాలు స్పష్టంగా బోర్డుపై ఉంచాలి. కానీ ఈ నియమాలను అధికారులు విస్మరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. సామాజిక సంస్థలు, ఆర్టీఐ కార్యకర్తలు గతంలో పలు సార్లు అవగాహన సదస్సులు నిర్వహించి అధికారులకు చట్టపరమైన బాధ్యతలు గుర్తు చేసినప్పటికీ, అధికారులు పెద్దగా పట్టించుకోలేదని తెలిపారు. ప్రజలు దరఖాస్తులు సమర్పించినా, సమాధానాలు ఆలస్యంగా రావడం లేదా అస్పష్టంగా ఇవ్వడం వల్ల వారి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.సమాచార హక్కు వికాస సమితి మండల సెక్రెటరీ ఇరుగు సైదులు మాట్లాడుతూ, "సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఉన్న శక్తివంతమైన సాధనం. కానీ అధికారులు దానిని నిర్లక్ష్యం చేస్తే పారదర్శకతే నష్టపోతుంది" అని అన్నారు.ప్రజలు ఇప్పుడు అధికారులను జాగ్రత్తపరచాలని, ప్రతి కార్యాలయంలో ఆర్టీఐ బోర్డులు తక్షణమే ఏర్పాటు చేసి, ప్రజల ఫిర్యాదులపై సకాలంలో చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చట్టం అందరికీ సమానంగా ఉండాలని, ప్రజల హక్కులను కాపాడడంలో అధికారులు ముందుండాలని విన్నవిస్తున్నారు.

# గజ్వేల్ లో ఘనంగా మైనంపల్లి రోహిత్ జన్మదిన వేడుకలు

గజ్వేల్, 1 నవంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదినం సందర్భంగా శనివారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరాపార్క్ కూడలి వద్ద టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, యువ నాయకులు ఉప్పల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సామ ప్రశాంతి, గజ్వేల్ పట్టణ మహిళా అధ్యక్షురాలు శోభ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు కుమారుడు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, నిత్యం ప్రజలకు అండగా ఉంటూ ప్రజా నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మైనంపల్లి రోహిత్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, నాగరాజు నేత, నాయిని తిరుపతి, నాయకం శ్రీనివాస్, భాస్కర్, సయ్యద్ బాబా, రాము తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్ రావు గారిని పరామర్శించిన పాలకవర్గం సభ్యులు



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 1 : సిద్దిపేట జిల్లా మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే మంత్రి,సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీశ్ రావు గారి తండ్రి సత్యనారాయణ గారు మృతి చెందిన నేపథ్యంలో శనివారం హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్ విల్లాస్ లో వారి నివాసానికి వెళ్లి తన్నీరు సత్యనారాయణ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ,హరీశ్ రావు గారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి కడవేరుగు మంజుల రాజనర్సు గారు మరియు సిద్దిపేట పాలకవర్గం మహిళ కౌన్సిలర్లు.పరామర్శించిన వారిలో...కౌన్సిలర్లు వంగ రేణుక తిరుమల్ రెడ్డి, వరాల కవిత సురేష్, బింగి బాల్ లక్ష్మి రాజేశం మాజీ కౌన్సిలర్ నాయకం పుష్పలత లక్ష్మణ్, దాసరి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్, అడ్డగట్ల కావేరి అంజి, ఫాతిమా బేగం వజీర్, బందారం శ్రీలత రాజు, తస్లీమ్ బేగం మొయిజ్, గుడాల సంధ్య శ్రీకాంత్, ఘూ%శీ%పల్లి శ్రీలత శ్రీహరి, గోపాలపురం దీప్తి నాగరాజు, కాటం శోభరాణి రఘురామ్ గారు ఉన్నారు.

# లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



అందజేశారు. కిషన్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా డైమండ్ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కిషన్ చనిపోవడం వారి కుటుంబానికి తీరని లోటు అని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. మనలో ఒకడు మా తోటి డ్రైవర్ చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. కిషన్ ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరేష్, బాలరాజు, ప్రభాకర్, సూరి, ఆసిఫ్, శంకర్, కిషన్, రజాక్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విధ్వంసమే వర్షపాతం అధికతకు కారణం – ఆదరి శ్రీనివాస్

విజన్ ఆంధ్ర నవంబర్ 01 భీమదేవరపల్లి: మండలంలో నమోదైన అధిక వర్షపాతం మనుషుల నిర్లక్ష్య చర్యల ఫలితమని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అడవుల నరికివేత, గుట్టల తవ్వకాలు, క్వారీలు, ఇటుక బట్టీల కాలుష్యం వాతావరణాన్ని దెబ్బతీస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమై అక్రమ తవ్వకాలు, చెట్ల నరికివేత, కాలుష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.





## కొనగట్టు క్షేత్రంలో సప్త వృక్షాలు, నాగుల చుట్టూ నిర్మాణానికి భూమి పూజ

చేవెళ్ల,నవంబర్ 01 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల కొనగట్టు క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సప్త వృక్షాలు, నాగుల విగ్రహాల చుట్టూ అభివృద్ధి పనుల నిర్మాణానికి భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమానికి దాతలుగా మాజీ చేవెళ్ల మండల కో-ఆప్షన్ సభ్యులు, మైనారిటీ సెల్ నాయకులు సయ్యద్ బాబర్, చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివ ప్రసాద్, న్యాయవాది, ధరణి సెంటర్ ప్రొప్రైటర్ నిరంజన్ రెడ్డి, మల్గారి మధుసూదన్ రెడ్డి, కావలి మహేష్ ముందుకొచ్చారు. వీరు ఆలయ ధర్మకర్త సున్నపు వసంతంతో కలిసి భూమి పూజ నిర్వహించి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వసంతం మాట్లాడుతూ... భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగుతాయని. ఆలయాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం అన్నారు. దాతల సేవాభావాన్ని గుర్తిస్తూ ఆలయ ధర్మకర్త సున్నపు వసంతం వారిని పట్టు వస్త్రాలతో సన్మానించి అభినందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జె.ఎం. సురేష్ కుమార్ గురుస్వామి, కమిటీ సభ్యులు వెంకటేష్ గౌడ్, పాండు గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ కడమంచి ఆనంద్, బేగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ హోటళ్లలో మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు..

**నిబంధనలు ఉల్లంఘించినవారికి రూ. జరిమానా ..**

**ప్లాస్టిక్ వినియోగంపై కఠిన హెచ్చరిక**

**మున్సిపల్ కమిషనర్ ఏ శైలజ**

బోడుప్పల్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు హోటళ్లలో శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి,సంగీత ల ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ టీంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ చెఫ్, రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ లలో శుభ్రతా ప్రమాణాలు పాటించకపోవడం, నిషేధిత ప్లాస్టిక్ వినియోగం గమనించిన అధికారులు వాటిపై రూ.10 వెయ్యిలు,8 వెయ్యిలు,5వెయ్యిల చొప్పున జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఏ. శైలజ మాట్లాడుతూ

హోటల్ యజమానులు పరిశుభ్రత, ఆహార నాణ్యతపై రాజీ పడకూడదని, నిషేధిత ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్యావరణహితమైన ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచిస్తున్నామని తెలిపారు.ఇకపై ఇలాంటి తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.ఈ తనిఖీల్లో వార్డ్ ఆధికారులు,శానిటేషన్ సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# నెల్లూరు కూశయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి



### సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపు

నేలకొండపల్లి నవంబర్1 విజన్ ఆంధ్ర ప్రతినిధి : సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి నెల్లూరి కూశయ్య ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి. రామిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని మంగ్రాజుపల్లి గ్రామంలో నెల్లూరి కూశయ్య వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల కమిటీ సభ్యులు పెద్దిరాజు నరసయ్య అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ. కుశయ్య భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడారని, గుల్బర్గా జైలులో మూడున్నర సంవత్సరాలు జైలు జీవితం గడిపారన్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతాంగానికి తక్షణమే తగిన పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి తగిన మద్దతు ధరను చెల్లించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించడమే కూసెయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి వెంకట నరసయ్య, వెంకటయ్య, ఉన్నం వెంకన్న, కూశయ్య కుమారుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

- తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు..
- రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..
- బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్..




చిగురుమామిడి,నవంబర్01 (విజన్ ఆంధ్ర):రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్ ధ్వజమెత్తారు.శనివారం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.చిగురుమామిడి మండలంలో కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,గ్రామాలలో పంట నష్టపోయిన రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు వెళ్లి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలన్నారు.వర్షంలో తడిసి నల్లబడిన మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని భారీ వర్షాలకు పాడి ఆవులు మృతి చెందిన బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం అందించాలన్నారు.రైతులకు ఒక్కో ఎకరాకు ముప్పై వేల వరకు నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, జిల్లా నాయకులు ముంజ చంద్రయ్య,తాజా మాజీ ఉపసర్పంచ్ బుదర్తి మహేందర్, మాజీమండల అధ్యక్షులు అచ్చ రవీందర్,మండల ఉపాధ్యక్షులు కంది శంకర్,పడాల శ్రీనివాస్, పెందోట రఘునాథ్ చారీ,నడిగొట్టు కిరణ్,దొంత కర్ణకర్,సిద్దెంకి అనిల్,నిమ్మ రమాకాంత్ రెడ్డి,పెరాల రవీందర్, వరికోలు మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

## కోలూర్-మొగిలి రహదారికి తాత్కాలిక మరమ్మతులు

### - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు


విజన్ ఆంధ్ర బుధవారం 28-10-2025

ప్రమాదభరితంగా మారిన మొగిలి రోడ్డు

'నరకయాతన రోడ్డు'గా దుస్థితి!

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం

విజన్ ఆంధ్ర 29 Oct 2025 - Page 16

?తానూర్, నవంబర్ 01 (విజన్ ఆంధ్ర): తానూర్ మండలంలోని కోలూర్-మొగిలి ప్రధాన రహదారి దుస్థితిపై గత అక్టోబర్ 29న 'విజన్ ఆంధ్ర' దినపత్రికలో "ప్రమాదభరితంగా మారిన మొగిలి రోడ్డు: 'నరకయాతన రోడ్డు గా' దుస్థితి!" అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ స్పందించారు, ?ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, భారీ వర్షాల కారణంగా బురదమయమై, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించిన ఆరు కిలోమీటర్ల కోలూర్-మొగిలి రోడ్డుపై అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా, శుక్రవారం ఆ రహదారిపై మొరం (కంకరతో కూడిన మట్టి) వేయించారు, ?ఈ తాత్కాలిక మరమ్మత్తుల వలన ప్రయాణికులు ప్రస్తుతం కొంతమేర కష్టాల నుంచి ఉపశమనం పొందారు. ప్రయాణికులు మరియు కోలూర్, మొగిలి, మసల్గా తదితర గ్రామాల ప్రజలు తమ సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# నర్సాపూర్ లో ఏకో పార్క్ ప్రారంభోత్సవం

**-రాష్ట్రానికి తలమానికంగా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్**
**-టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కులి**
**-దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ**

నర్సాపూర్ 1 నవంబర్ (విజన్ఆంధ్ర) నియోజకవర్గంలో ఎకో పార్క్, పార్కు కాటేజీలను శనివారం దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.తెలంగాణలోని ఒక అరుదైన పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.
పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఎకో పార్క్ వంటి ప్రాజెక్టులు కొత్త తరానికి స్ఫూర్తినందించే విధంగా ఉంటాయన్నారు.ఇది యువతీ యువకులకు ప్రకృతి ప్రేమను అలవరించడంలో దోహద పడుతుందని చెప్పారు.పార్కులో అరుదైన మొక్కలు, ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు.
పార్కులో ఏర్పాటు చేసిన వేదికలు, లగ్జరీ సదుపాయాలు, పిక్నిక్ స్పాట్స్, ఈవెంట్స్ నిర్వహించుకునే ఫెసిలిటీలు, పచ్చదనం లాంటివి అన్ని



సందర్శకులను ఆకట్టుకుంటాయనితెలిపారు కుటుంబ సభ్యులతో సహా పర్యావరణాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతిఒక్కరూ తప్పకుండా సందర్శించాల్సిన పార్కుగా ఇది రూపుదిద్దుకుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వందేమాతరం గీతం లోని సుజలం,సుఫలం, మలయజ సీతలాం పదాలలో లోని ఏదీ ఒకటి అమలవుతలేదని అన్నారు. ఎకో పార్కు చెరువు డంపింగ్ యార్డ్ కావద్దన్నారు.గ్రామాలు పిలుస్తున్నాయి అనే నినాదం రావాలన్నారు.ప్రకృతిని ప్రేమించాలని, కాలుష్యం తగ్గించాలని,పార్కు నిర్వాహకులకు సూచించారు.
స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి అడవి ఒక ఆస్తి, వరం అన్నారు. పార్క్ వల్ల నర్సాపూర్ కు మరింత గుర్తింపు వస్తుందన్నారు . సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడవడానికి, ఆహ్లాదంగా ఉండడానికి ఈ పార్కు దోహదపడుతుందన్నారు. నర్సాపూర్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఆపి,నియోజక వర్గ అభివృద్ధి కి సహకరించని మంత్రి కి విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్ ,ప్రధాన అటవీ సంరక్షణ అధికారి,సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి ,విష్ణు చైతన్య రెడ్డి ,జిల్లా అటవీ అధికారి జోజీ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవిరైన రైతు ఆశలు... చేనుపైనే మొలక వచ్చిన దాన్యం

**హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులను నిలువెల్లా ముంచిన తుఫాన్**
**కోసేలోపే కొంప ముంచిన తుఫాన్**
**నియోజకవర్గంలో రైతన్న తీవ్ర ఆవేదన**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 1: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో మొంథా తుఫాన్ చాలామంది రైతుల ఆశలపై నీళు చల్లి వెళ్లిపోయింది.ఎప్పుడు కరువు కాటకాలతో కరువుతో తల్లడిల్లే హుస్నాబాద్ నేల మీద గతంలో ఎప్పుడూ లేనంతగా ఎన్నడూ చూడనంతగా ఆకాశానికి చిల్లు పడినట్లు 30 సెంటీమీటర్లకు పైగా వర్షం పడి రైతాంగాన్ని కోలుకోలుని దెబ్బతీసింది.ఎంతోమంది రైతులు ఆరుగాలం శ్రమించి అష్ట కష్టాలు పడి పంట వేసిన నుండి చేతికి వచ్చేవరకు ఎంతో పెట్టుబడి పెట్టి ఎన్నో ఆశలతో ఎదురుచూస్తూ ఉంటాడు రైతన్న అలాంటి రైతన్నకు ఇప్పుడు తుఫాను దెబ్బతో అంతులేని కష్టం వచ్చి పడింది.నియోజకవర్గంలో మొంథా తుఫాన్ వలన



ఎంతోమంది రైతులు నష్టపోయారు వీరిలో ఒక్కొక్కరిది ఒక్కొక్క గాధ ఒకరిదేమో పంట చేతికి వచ్చిన తర్వాత పంట అమ్ముకునే సమయంలో నీళ్ల పాలు అయింది మరొకరిదేమో పంట కోయకముంది చేనుపైనే మొలక వచ్చింది కొందరిది అమ్ముదామని మార్కెట్ కి వడ్లు తీసుకువస్తే కొట్టుకుపోయాయి మరికొందరివి కల్లాల్లోనే తడిసిపోయాయి. పొలంలోని వరదతో ఇసుక మెటలు వారింది.పత్తి మొత్తం తడిసి పురుగు పట్టిపోతుంది. మొక్కజొన్న నాశనం అయిపోయింది.ఈ సందర్భంగా ఈ ఘటన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన పోలవేణి వెంకటయ్య అనే రైతు ది ఆయనకున్న కొద్దిపాటి భూమిలోనే వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు ఈసారి పంట బాగా పండింది తెచ్చిన అప్పులు తీరుతాయిలే అనే లోపే రాకాసి వర్షాలు ఆయన పొలాన్ని మొత్తం ముంచేస్తాయి. వర్షాల దాటికి వరి పైరు మొత్తం నేలకొరిగింది వరద ఉధృతి కొనసాగుతుండడంతో చేను మీద ఉన్న ధాన్యం మొత్తం మొలక వచ్చేసింది. అధికారులు స్పందించి నష్టపరిహారం ఇప్పించాలని వేడుకుంటున్నాడు. ఇలాంటి వెంకటయ్యలు నియోజకవర్గంలో ఎందరో కంటతడి పెడుతున్నారు వారి ఆవేదనను వారి బాధను ప్రభుత్వం అర్థం చేసుకొని ఆదుకోవాలని రైతన్నలు కోరుకుంటున్నారు.

## దోస పహాడ్ ప్రభుత్వ పాఠశాలకు చేయూత

పెన్ పహాడ్, నవంబర్ 1( విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని యుపిఎస్ దోసపహాడ్ పాఠశాలకు దోస పహాడ్ గ్రామానికి చెందిన కర్ణం ధనమ్మ,నరసమ్మ జ్ఞాపకార్థం కరణం లక్ష్మి గురువయ్య దంపతులు పాఠశాలకు మధ్యాహ్న భోజనం వండుటకు పదివేల రూపాయలువిలువ గల రెండు పోయిలు,ఒక సిలిండర్ పాఠశాలకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నర్సయ్య, వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ వారున్నారు. అనంతరం దాతలను ఉపాధ్యాయుల విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కరణం కరుణాకర్ లత, ప్రధాన ఉపాధ్యాయులు పిండిగ నరసయ్య,మామిడి వెంకన్న, ఆదర్శ కమిటీ చైర్మన్ పందిరి రేణుక వీరస్వామి విజయ కుమారి విప్లవ కుమార్ వై వెంకన్న , గ్రామస్తులు గద్దల నాగయ్య, దొంగరి నాగార్జున, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపై చెత్త వేస్తే తప్పదు భారీ మూల్యం...

**పారిశుద్ధ్యం ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో కమిషనర్ శైలజ**

మేడిపల్లి,నవంబర్01(విజన్ ఆంధ్ర ) : రోడ్లపై చెత్తవేస్తే భారీ జరిమాన విధిస్తామని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఎ.శైలజ తెలిపారు.కార్పొరేషన్ పరిదిలోని 21 డివిజన్ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని కమిషనర్ ఏ.శైలజ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రోడ్లపై అధిక చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి అక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి అక్కడి ప్రజలకు అవగాహన కల్పిస్తూ బోర్డులను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.నగర పరిశుభ్రతనే ముఖ్యమని ప్రజలు అర్థం చేసుకొని సహకరించాలని కోరారు.మన ఇంటి వద్దకు వచ్చే చెత్త ఆటోలకు చెత్తను వేయాలని తడి,పొడి చెత్తను వేరు చేసి అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజి కార్పొరేటర్ సుమన్ నాయక్,శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్.ఐ.సంగీత,జాన్ పాల్,సుమలత, వినోద్ సూపర్వైజర్లు,పారిశుద్ధ్య కార్మికులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సోదరుడి మృతి...

బోడుప్పల్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సోదరుడు బోడుప్పల్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర బిక్షపతి యాదవ్ శనివారం మృతి చెందారు.
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తన నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. మరణవార్త తెలిసిన వెంటనే రాజకీయ నేతలు, అభిమానులు, స్నేహితులు బిక్షపతి యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.
అంత్యక్రియలలో మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేష్,బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు పోగుల నర్సింహ్మారెడ్డి,మాజీ కార్పోరేటర్లు, పలు పార్టీల నాయకులు పెద్ద పాల్గొని నివాళులర్పించారు. స్థానిక ప్రజలు ఆయన మృతికి సంతాపం తెలిపారు.



# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పేదలకు వరం

## – కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



కోదాడ, నవంబర్ 01(విజన్ ఆంధ్ర): పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదలకు నిజమైన వరమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతి పేద యువతి వివాహానికి అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతీ దరఖాస్తుదారునికి నిర్బంధంగా సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వం పేదల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కట్టుబడి ఉంది. ప్రతి అర్హురాలికి ఆర్థిక సాయం అందేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఎవరూ న్యాయం కోల్పోకుండా చూసుకుంటాం అని తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 181 మంది లబ్ధిదారులకు రూ. 18,12,996 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఏ రమాదేవి, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, కోదాడ మండల ఉపాధ్యక్షుడు ఎర్ల సీతారామరెడ్డి, ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి, పాలకి సురేష్, తొండపు సతీష్, నల్లపాటి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పులి సులోచన రావు, బానోతు అంబేద్కర్, ఎడవల్లి బాల్రెడ్డి, ఎర్ల నారపరెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజనని సేవా రత్న అవార్డు అందుకున్న జర్నలిస్ట్ తంగెళ్ళపల్లి లక్ష్మణ్

కోదాడ, నవంబర్ 01 (విజన్ ఆంధ్ర): హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని విశ్వజనని ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల నలు మూలల నుండి వివిధ రంగాలలో స్వచ్ఛంద సేవలు అందించే వారిని గుర్తించి, విశ్వజనని ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా... కోదాడకు చెందిన సీనియర్ జర్నలిస్టు మరియు సమాచార హక్కు సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్ విశ్వజనని సేవారత్న అవార్డును ప్రముఖ రాజకీయ నాయకులు, సినీ నటుల చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు అందుకున్న అనంతరం లక్ష్మణ్... మాట్లాడుతూ, సమాజంలో సేవలు చేసే వారిని గుర్తించి, అవార్డు రూపంలో ప్రోత్సహించడం వారి సేవలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రోత్సాహకంగా ఉంటుందని, ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచుతుందని అన్నారు. బొగ్గారపు బ్రహ్మానందం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు సందర్భంగా లక్ష్మణ్ కు పలువురు నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు అభినందనలు తెలిపారు.

# వర్షాలతో నష్టపోయిన రైతుల పేర్లను నమోదు చేయాలి

**-రామంచలో నష్టపోయిన వరి పంటను పరిశీలించిన తహసీల్దార్ రమేష్..**

**-మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో వరి పంటల పరిశీలన..**



చిగురుమామిడి,నవంబర్01 (విజన్ ఆంధ్ర):ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతు పేరును నమోదు చేయాలని చిగురుమామిడి తహసిల్దార్ ముద్దసాని రమేష్ వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ రమేష్ బొమ్మగళ్ళ మల్లవ్వ నష్టపోయిన వరి పంటను పరిశీలించారు. రైతులు ఎవరు అధైర్య పడద్దని నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. రామంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొబ్బల బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ కు రామంచ గ్రామంలో వర్షాలతో రైతులు నష్టపోయిన పరిస్థితిని ఫోన్ ద్వారా వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ తాహసిల్దార్ కి ఫోన్ చేసి వెంటనే మల్లవ్వ పంట పొలాన్ని పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసినట్లు దొబ్బల బాబు తెలిపారు. తమ గ్రామానికి వచ్చి రైతులు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన తహసీల్దార్ కు, ఆదేశాలు జారీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తార,మాజీసర్పంచ్ పేరాల తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొబ్బల బాబు,వెల్దండి వేణు,కంటే శ్రీనివాస్ దాసరి రవి,ఏఈఓ ప్రణయ్, జిపిఓ కొమురయ్య,తదితరులు ఉన్నారు.

# యోగ టీచర్ ట్రైనింగ్ కోర్సులకు స్పెషల్ అడ్మిషన్లు ప్రారంభం

**- ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్**

**-ల్యాండ్ సర్వేయర్ ఎలక్ట్రీషియన్.**

**- చివరి అవకాశం 04-11-2025 మాత్రమే.**

**-లక్ష్య ఎడ్యుకేషన్ అకాడమీ కో ఆర్డినేటర్ అనంతుల సతీష్.**

కోదాడ, నవంబర్ 01 : (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా యోగ,ప్రీస్కూల్ టీచర్ ట్రైనింగ్ ,ల్యాండ్ సర్వేయర్ ,ఎలక్ట్రిషన్ బ్యూటీషియన్ కోర్సులకు ఆకరీ గడువు నవంబర్ 04 స్పెషల్ అడ్మిషన్లు ఉన్నదని కోదాడ లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు కోర్సులు ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులకు ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయబడునని పేర్కొన్నారు అడ్మిషన్లకు పది పాసైన వారందరు అడ్మిషన్లు చేసుకునే అవకాశం కలదు ఎస్ఎస్సి మెమో ఆధార్ ఫోటో తీసుకొని రాగలరు అని అన్నారు. అడ్మిషన్లకు మరిన్ని వివరాలకి లక్ష్య డిస్టెన్స్ అకాడమీ బ్రిలియంట్ స్కూల్ పక్కన నయానగర్ కోదాడ ఆఫీసులో కానీ, ఈ ఫోన్ నెంబర్లను 9542107771, 7981 528312 సంప్రదించవలసినదిగా లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ కోరారు.

# శ్రమను నమ్ముకొని కష్టజీవులకు అండగా నిలుస్తున్న సిపిఐ కార్యకర్తలు

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 1 : శ్రమను నమ్ముకొని కష్టజీవులకు అండగా నిలిచి అన్యాయాన్ని సిపిఐ కార్యకర్తలు అండగా నిలుస్తారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట హుస్నాబాద్ లోని సిపిఐ కార్యాలయంలో శ్రమజీవి తోపుడు బండి మల్లయ్య యాదవ్ వర్ధంతి నిర్వహించ్చారు. తన చిత్ర పటానికి సిపిఐ నాయకులు కార్యకర్తలతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ మేకల మల్లయ్య యాదవ్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన ప్రజా పోరాటాలు గుర్తు కొస్తున్నాయని తను ఆశించిన ఆశయం పేదల రాజ్యం రాలేదని ఇంకా నేరవేర లేదని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకారం దేశ ప్రజలు పేదలకు స్వాతంత్ర్య ఫలాలు అందడం లేదని ఆయన చూపిన పోరాట బాటలో అన్యాయాన్ని ఎదిరించేందుకు నేటి యువతరం భారత కమ్యూనిస్టుపార్టీ(సిపిఐ) చేస్తున్న ప్రజా పోరాటాల బాటలో ముందుకు రావాలని అప్పుడే మేకల మల్లయ్య యాదవ్, అమరవీరులు ఆశించిన ఆశయాలు ఫలిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోదిల కుమారస్వామి,గూడ పద్మ, అయిలేని మల్లారెడ్డి,కాల్వల ఎల్లయ్య,దొంతరవేని రజిత, పెద్ది నిర్మల,మహ్మద్ అంకుశావలి,దండుగుల ఎల్లయ్య,దొంతరవేని రాజవ్వ,పున్న లక్ష్మి,మేకల మల్లయ్య యాదవ్,చంద్రశేఖర్ యాదవ్,మునిగంటి శంకరాచారి,ఆవుకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 26 వ రోజు కొనసాగిన అయ్యప్ప స్వాములు అన్నదానం

**-58 రోజుల పాటు నిత్యం కొనసాగనున్న అన్నదాన కార్యక్రమం.**

**-దాతలు సహకరించాలి ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు.**



అనంతగిరి, నవంబర్ 01 (విజన్ ఆంధ్ర): అనంతగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మినీ శబరిమల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో 26 వ రోజు అన్నదాన కార్యక్రమం కొనసాగింది. అయ్యప్ప దీక్ష చేపట్టిన 520 మంది స్వాములు అన్న ప్రసాద వితరణ భిక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి ఆశీస్సులతో పాత్రులు కావాలని కోరారు. అన్నదానానికి దాతలుగా వ్యవహరిస్తున్న వారిపై స్వామి వారి కరుణ కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు.

# కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రజా పోరు

## దోమడుగు నుండి బొంతపల్లి ప్రధాన రహదారి పై ర్యాలీ నిరసన




జిన్నారం గుమ్మడిదల/నవంబర్ 01 (విజన్ ఆంధ్ర న్యూస్)లి గుమ్మడిదల మున్సిపాలిటీ దోమడుగు గ్రామంలో వ్యర్థ రసాయనాల వల్ల నల్లకుంట ఎర్రకుంటగా మార్చిన హెటిరో డ్రగ్స్ యూనిట్ 1 పరిశ్రమను వెంటనే ఎత్తివేయాలని గ్రామ ప్రజలు దోమడుగు పురవీధులతోపాటు బొంతపల్లి కమాన్ ప్రధాన రహదారి పై ర్యాలీ నిరసన కార్యక్రమాలను శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాలుష్య వ్యతిరేక పోరాట సమితి సభ్యులు బాబురావు మాట్లాడుతూ... పరిశ్రమల యాజమాన్యాలతో వివిధ పార్టీల నాయకులు అధికారులు పరిశ్రమలు ఇచ్చిన తాయిలాలకు తలొగ్గి సామాన్య ప్రజలకు జరుగుతున్న ముప్పును పట్టించుకోవడం లేదన్నారు. సుమారు గత నెల 15 రోజుల నుండి జరుగుతున్నటువంటి పోరాటం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించినప్పటికీ అధికారుల్లో మాత్రం చలనం రాకపోవడానికి కారణం ఏమిటో అని ఆశ్చర్యపోతున్నారు. వెంటనే నల్లకుంటను పరిశీలించి దానివల్ల జరిగే ముప్పును పరిగణంలోకి తీసుకొని సంబంధిత పరిశ్రమల పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు మహిళలు యువకులు,రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు,లేనిచో ఉ ద్యమాన్ని మరింత ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.



## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది బాబా సైలాని నగర్‌లో ఇంటింటికీ పాదయాత్ర

### ఓటు వేయాలని ప్రజలను కోరిన మహ్మద్ రఫీ

కుత్బుల్లాపూర్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలో చింతల్ డివిజన్ నాయకులు, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మహ్మద్ రఫీ బోరబండ డివిజన్‌లోని బూత్ నంబర్ 365, 366, 367, 367 %ూా% ప్రాంతాలైన బాబా సైలాని నగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి కార్గుర్తుకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ప్రజలతో మాట్లాడిన మహ్మద్ రఫీ , " అభివృద్ధి పట్ల కట్టుబడి ఉన్న నాయకుడు. ప్రజల సమస్యలను పరిష్కరించే ధైర్యం, నిబద్ధత ఉన్న అభ్యర్థికి మద్దతు ఇవ్వడం ద్వారా మన ప్రాంత అభివృద్ధి సాధ్యం అవుతుంది" అని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో బస్వారాజ్ , శేఖర్ రావు , ప్రభాకర్ గుప్తా , అబ్బు బాయ్ , దాస్ , మెట్టు కృష్ణ , జడ్సన్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు. స్థానికులు మహ్మద్ రఫీ బృందానికి హర్షాతిరేక స్వాగతం పలికారు.

## మల్లూరు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రంలో భక్తుల రద్దీ

మంగపేట నవంబర్ 01 (విజన్ ఆంధ్ర) : మండలంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్లను దర్శించు కోవాడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కాకుండా హైదరాబాద్ ఖమ్మం ఆంధ్రప్రదేశ్ నుండి భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో వచ్చారు కార్తీకమాసం రెండవ శనివారం కావడంతో భక్తులు ముందుగా చింతామణి జలపాతం వద్దా స్నానాలు ఆచరించి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులతో శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో హరి నామ స్మరణతో మర్మోగింది స్వామివారి దర్శనం చేసుకొని పూలు పండ్లు పసుపు కుంకుమ కానుకలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకొన్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఆలయ ఈఓ కల్పించారు ఆలయ ప్రధాన అర్చకులు వచ్చిన భక్తులకు స్వామి వారి పేరు మీద అర్చనలు చేసి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం

కోదాడ, నవంబర్ 01 (విజన్ ఆంధ్ర) : కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములు చేసే పూజలు అన్నదానాలు పుణ్య కార్యాలని మహా లక్ష్మయ్య గురు స్వామి అన్నారు కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు స్వామి నివాసంలో శనివారం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అన్నదాత మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులు 41 రోజు ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దీక్షలు చేపడతారని స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయటం ఎంతో సంతోషంగా ఉంటుందని అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు గురు స్వామి మహా లక్ష్మయ్య గణపతికి అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు స్వాములకు సద్ది అనంతరం రావెళ్ల కృష్ణారావు మాలతి తాళ్లూరి



నరసింహారావు సరిత దంపతులచే స్వాములకు పండ్లు ప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో గురు స్వాములు మల్లెల రామయ్య చలిగంటి లక్ష్మణ్ బద్రి బాధే రాము మరికంటి లక్ష్మణ్ బండి శ్రీనివాస్ గౌడ్ కన్నె స్వాములు వీటి స్వామి తదితరులు పాల్గొన్నారు

## అమరవీరుల త్యాగాలు వృధా కావు.. సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ..

ఇల్లందు, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర) ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి సభలు ఇల్లందు పట్టణ పరిధిలో దండుమైసయ్య, పగడాల వెంకన్న,బొర్ర వీరస్వామి,సాదిలేని లక్ష్మయ్య స్మారక స్థూపం ల వద్ద ఎండి. రాసుద్దిన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ముందుగా అమరవీరుల స్థూపం పై ఎర్ర జెండాను సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పట్టణ కమిటీ సభ్యుడు డి. మోహన్ రావు ఎగరవేయడం జరిగింది.అనంతరం అమరవీరుల వర్ధంతి సభను ఉద్దేశించి సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ భూమి, భుక్తి,పేద ప్రజల విముక్తి కోసం పోరాడి అమరులైన అమరవీరులు అజేయులని వారి త్యాగం వృధా కాదని కొనియాడారు.దోపిడీ పాలకవర్గాలు పేద ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను బూటకపు ఎన్కౌంటర్ లతో హతమార్చినంత మాత్రాన విప్లవ%శీ% అంతం కాదని దేశంలో దోపిడీ ఉన్నంతవరకు ప్రజా పోరాటాలు వర్ధిల్లుతాయని వారు అన్నారు.ప్రజా పోరాటాలను పాలకులు అనిచి వేయాలని కుట్ర చేసినప్పుడు ప్రజలు సాయుధ తిరుగుబాటు దారి ఎంచుకోక తప్పదని వారు అన్నారు.నేడు బిజెపి మతతత్వ కేంద్రప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను ప్రశ్నించే గొంతుకను పోరాడే ఉద్యమాలను ఉక్కుపాదంతో ఆనిఛి వేస్తుందని కావున పేద ప్రజలు ఒకే ఏజెండా మీదకి రావలసిన అవసరం ఉందని విప్లవకారులు అమరవీరుల ఆశయ లక్ష్యం కోసం ఒకే వేదిక



మీదికి రావలసిన అవసరం నేటి పరిస్థితులు తెలియజేస్తున్నాయని వారు అన్నారు.పేద ప్రజల రాజ్యమే లక్ష్యంగా విప్లవకారులు ఐక్యం కావాలని అన్నారు.అమరవీరుల ఆశయ సాధన కోసం మనమందరం కంకణ బద్ధులమై ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అలా ఉద్యమించినప్పుడే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్,ఐ ఎఫ్ టి యు నాయకులు గూల్ల సదయ్య, మండల వెంకన్న,ఏ. అంజయ్య, మహేందర్,నునేశ్వర్ రావు, నరసింహారావు,చారి, లాలు,రాసాల లింగం,వీరయ్య, పీకే.వెంకయ్య,కొర్స రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో ఘనంగా రామబాణం చికెన్ సెంటర్ ప్రారంభోత్సవం

నెలకొండపల్లి నవంబర్ 1 విజన్ ఆంధ్ర ప్రతినిధి నేలకొండపల్లిలో లక్కం శ్యామ్ %ు% ఉమ మహేశ్వరావులు నూతనంగా ఏర్పాటు చేసిన రామబాణం అనేచికెన్ సెంటర్ నురిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి, జెర్రీ పోతుల అంజిని.పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జెర్రిపోతుల సత్యనారాయణ. నాగేశ్వరరావు, నెలకొండపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ లక్కం కొండలు, నేలకొండపల్లి సొసైటీ డైరెక్టర్ మైస శంకర్, సిరికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేత

మంగపేట నవంబర్ 01 (విజన్ ఆంధ్ర) రిపోర్టర్ మండలంలో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి శ్రీలక్ష్మి అధ్యర్యంలో జాదవ్పూర్ యూనివర్సిటీ ఆలుమినీ అసోసియేషన్ హైదరాబాద్ ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 60 వేల రూపాయల విలువైన డ్యూయల్ డెస్క్ బెంచీలు పీఎం శ్రీ రాజుపేట ఉన్నత పాఠశాలకు అందజేసారు ఈ కార్యక్రమంలో జే యూ అసోసియేషన్ తరఫున హైదరాబాద్ గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ అయింద్రిలా గోషల్ మాట్లాడుతూ విద్యార్థులుగా కేవలం పాఠశాలకు రావడం పాఠ్యపుస్తకాలు చదవడం కాకుండా అదనపు విజ్ఞానాన్ని కూడా పెంచుకోవాలన్నారు అదేవిధంగా ఉన్నత వ్యక్తిత్వాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. మరొక సేవా సంస్థ ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ ములుగు వ్యవస్థపాకులు పింగళి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులే మట్టిలో మాణిక్యాలు వారే రేపు కాబోయే దేశ నిర్మాతలు అనే ఏకైక లక్ష్యంతో




అనేక రకాల రూపాలలో ఈ విధమైన సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు చెడు అనేది తమ దృష్టిలోకి రాకుండా మంచి అనేటువంటి వాటిపైనే ఏకాగ్రత కలిగి ఉండి తమ ఉన్నత లక్ష్యాన్ని చేదించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎక్కడో జాదవ్పూర్ యూనివర్సిటీ పశ్చిమ బెంగాల్లో కలుసుకున్నటువంటి వేరువేరు రాష్ట్రాల వ్యక్తులు హైదరాబాద్ కేంద్రంగా తమ యొక్క వృత్తి బాధ్యతను నిర్వర్తిస్తూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమ యొక్క సహాయ సహకారాలు అందించడం అభినందించదగ్గ తగ్గ విషయం అన్నారు. దేశ భవిష్యత్తు దేశంలో ఉన్నతమైన వ్యక్తులు తయారు కావడం కేవలము పాఠశాలలోనే అనే ఒక కారణంతో చిన్నారి విద్యార్థులకు ఉపయోగకరమైన వనరులు అందించడం వలన ఈనాటి బాలలు దేశానికి భావి భారత నిర్మాతలు అవుతారని అటువంటి ఒక ఆలోచనతో వీరు ఇంత పెద్ద సహాయాన్ని అందించడం మా పాఠశాలకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ ఎర్రం సుమతి వీడిసి మెంబర్ జ్యోతి దేబోపం చక్రబర్తి సెక్రటరీ సౌరవ్ చౌదరి అభి మజుందార్ ప్రియ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పింగళి నాగరాజు ఎల్కతుర్తి శ్రీహరి సందీపాన్ రాయ్ పియాలి రాయ్ శుభరో ఘోషల్ అభిజిత్ సుధేష్ణ భట్టాచార్జీ, శ్రీధర్ బాబు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు

# 27సంవత్సరాలక్రితంప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకుచెక్కుఅందజేసినకార్మికశాఖఅధికారి కృష్ణవేణి





నేలకొండపల్లి నవంబర్ 1 విజన్ ఆంధ్ర ప్రతినిధి నెలకొండపల్లి మండల పరిధిలోనే కోరుట్ల గూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఖమ్మం రూరల్ మండల పరిధిలోని వెంకటగిరి సమీపంలో దాదాపు 17 సంవత్సరాల క్రితం ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. ఈ కేసు కోర్టుకు వెళ్ళింది కొంతకాలం నడిచి ఆగిపోయింది.మృతుడు కొత్తపల్లి వెంకటేశ్వరరావు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడుబచ్చలకూరి నాగరాజు బాధితులకు న్యాయం జరగాలనే ఉద్దేశం తో చొరవ తీసుకుని లాయర్ గా ఆకుల శేఖర్ ని ఏర్పాటు చేసి కేసును ముందుకు తీసుకెళ్లారు. 17సంవత్సరాల తర్వాత మృతుని కుటుంబానికి న్యాయం జరిగింది. దీంతోకార్మిక శాఖసహాయ కమీషనర్ ఖమ్మం కోర్ట్ మృతునికి నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చింది. శనివారం బాధితులకు అనుకూలంగా తీర్పు రావడం తో కొత్తపల్లి వెంకటేశ్వరరావు భార్య నాగమణి తల్లి భద్రమ్మకు రెండు లక్షల 81 వేల 321 ల నష్టపరిహారాన్ని కార్మిక శాఖ అధికారి కృష్ణవేణి అందజేశారు. కేసును ముందుకు తీసుకుపోయి తమ కుటుంబాలకు న్యాయం జరిగేలా చూసిన బచ్చలకూరి నాగరాజు గారికి బాధ్యత కుటుంబంకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో కొరట్లగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకుడుకొత్తపల్లి సుబ్బారావు, కోరట్లగూడెం మాజీ సర్పంచ్ షేక్ జహీరాభీ, బచ్చలకూరి ఉదయ్ ప్రతాప్, కొత్తపల్లి సాయి తదితరులుపాల్గొన్నారు.

# గుండెపోటుతో జర్నలిస్టు మృతి

## ప్రగాఢ సంతాపం తెలిపిన రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు



షాబాద్, నవంబర్ 01(విజన్ ఆంధ్ర) షాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన రాములు షాబాద్ మండల కేంద్రంలో ఆంధ్రప్రభ రిపోర్టర్ గా సేవలందిస్తున్నారు.శనివారం మధ్యరాత్రి 3 గంటల సమయాన గుండెపోటుతో అకాల మరణం చెందారు. జర్నలిస్టు అకాల మరణ వార్త తెలుసుకొని రాజకీయ నాయకులు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, తదితర నాయకులు, ప్రభుత్వ అధికారులు ఎస్సీ కార్పొరేషన్ ఈ డి పద్మావతి,షాబాద్ మండల ఎమ్మార్వో ఎండి అన్వర్,ఎంపీడీవో అపర్ణ, షాబాద్ మండల జర్నలిస్టులు వారి నివాసానికి చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.అలాగే వారి కుటుంబాన్ని అన్ని వైపులా ఆదుకుంటామని భరోసానిచ్చారు.

# ఘనంగా జాతీయ కర్రసాము సదస్సు ప్రారంభం

## -సొంటిరెడ్డి పున్నారెడ్డి అధ్యక్షతన ప్రారంభోత్సవ వేడుకలు

## - సంప్రదాయ క్రీడలకు మరింత గుర్తింపు అవసరం



కుత్బుల్లాపూర్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ మండలం పరిధిలోని గజులరామారాం డివిజన్‌లో ఉన్న శ్రీ ఎస్పీ ఆర్ గ్లోబల్ స్కూల్ ప్రాంగణంలో బూమ్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కర్రసాము సదస్సు, సెలెక్షన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ కర్రసాము నిర్వాహకులు మహమ్మద్ రఫీ షేక్ అధ్యక్షత వహించగా, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“కర్రసాము వంటి సంప్రదాయ క్రీడలు మన సంస్కృతికి ప్రతీకలు అని చెప్పారు. ఈ ఆటలు పిల్లల్లో ధైర్యాన్ని, చాతుర్యాన్ని పెంపొందిస్తాయి అని తెలిపారు. ఆధునిక క్రీడలతో పాటు మన సంప్రదాయ క్రీడలకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలి,” అని ఆయన పేర్కొన్నారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ సదస్సులో దేశవ్యాప్తంగా వచ్చిన యువతీ యువకులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి, బూమ్స్ అకాడమీ నిర్వాహకులు కృష్ణ, కర్రసాము ప్రదర్శించిన చిన్నారులు, వారి తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సంప్రదాయ క్రీడల ప్రోత్సాహానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ భిక్షాటన

## విద్యార్థులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లు విద్యార్థుల హక్కు

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

వేములవాడ టౌన్ నవంబర్ 01( విజన్ ఆంధ్ర) ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని భిక్షాటన చేస్తూ వేములవాడ లో తెలంగాణ తల్లి చౌరస్తా లో నిరసన తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన ఎందుకు లేదని వారు అన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మీ పిల్లలకు ఉన్నతమైన చదువులను అందిస్తానని హామీలు ఇస్తూ ,ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్లు ఎందుకు ఇవ్వడంలేదని అన్నారు. అధికారంలోకి రావడం కోసం మాయమాటలు చెబుతున్నారు ఉప ఎన్నిక పైన ఉన్న శ్రద్ధ ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల పైన ఎందుకు లేదు,స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్లు పైన ఆధారపడి చదివె విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా ? కళాశాలలకు విద్యార్థులు వెళ్లి సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగితే రియంబర్స్మెంట్ మీరే కట్టాలని వేధిస్తున్న పరిస్థితి యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారు.దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తు రోడ్ల పైన పడుతున్న పరిస్థితి. విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడం ద్వారానే రోడ్ల మీదికి వచ్చి అనేక ఆందోళనలో పోరాటాలు చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే కుట్ర పన్నుతుంది తప్ప విద్యార్థుల సమస్యని పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ముందుకు పోవడం లేదని వారు ఆరోపించారు, గత ప్రభుత్వం చేసిన తప్పునే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారసత్వంగా ముందుకు తీసుకు వెళ్తూ విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భిక్షాటన చేస్తూ ఉంటే ప్రజలు సంపూర్ణంగా మాకు తెలియజేస్తూ మీ పోరాటాల్లో మేము కూడా భాగస్వామ్యం అవుతామని విద్యార్థులకు నాయకులకు ధైర్యం చెబుతూ పోరాటాలను కొనసాగివ్వాలని ప్రజలు భారీ సంఖ్యలో ఈరోజు చేపట్టిన భిక్షటన లో తెలియజేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్




చేశారు ప్రభుత్వ విప్ గా అది శ్రీనివాస్ గారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు జిల్లాలో ఎంతో మంది విద్యార్థులు వారి చదువులకు దూరం అవుతున్న సంగతి వారికి ప్రత్యక్షంగా తెలుసు దీన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలని, దీనిపైన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు రావాల్సిన బకాయిలను విడుదల చేసే విధంగా వారు పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కడారీ శివ, నాయకులు సాయికుమార్ , నందిని , నాగరాణి తదితరులు పాల్గొన్నారు...

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో
# ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం
### వల్లాల నవీన్ యాదవ్ విజయానికి కుత్బుల్లాపూర్



జూబ్లీహిల్స్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ఊపందుకుంది. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుంటూ, పార్టీ కలపత్రాలను పంచుతూ, కాంగ్రెస్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. "రాహుల్ గాంధీ ఆలోచనలకు అండగా నిలబడి, జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం నవీన్ యాదవ్ కి ఓటు వేయాలి" అని కొలన్ హనుమంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు జేమ్స్ , శ్రావణ్ , సంజీవ్ రెడ్డి , అలాగే డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జకీర్ (131), శివకుమార్ (127), సంతోష్ (129), పండరి (128), గణేష్ (126), లయకు (125) పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారంలో నిమగ్నమయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజల్లో విశేష స్పందనను రాబడుతోంది.

### మద్యం సేవించి వాహనాలు నడిపితే నేరుగా జైలుకే : ఎస్సై బి నరేష్



తెలకపల్లి, నవంబర్1(విజన్ఆంధ్ర) మద్యం సేవించి రోడ్ల వెంట వాహనాలు నడిపితే నేరుగా జైలుకే పంపిస్తామని తెలకపల్లి ఎస్సై బి నరేష్ హెచ్చరించారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన నిందితులను నాగర్ కర్నూల్ జె ఎ ఫ్ సీ ఎం కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వపరాలు పరిశీలించిన జడ్జి శృతిదూత నిందితులకు జైలు శిక్ష జరిమానా విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు ఆలేరు గ్రామానికి చెందిన మల్లేష్ కు 20 రోజుల జైలు శిక్ష, పర్వతాపూర్ గ్రామానికి చెందిన రాములు కు, తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన బి.రాములు కు రూ.1500 చొప్పున న్యాయమూర్తి శుక్రవారం సాయంత్రం జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు, ఇప్పటికైనా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని ఎస్సై సూచించారు.

### పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలుకు ఘన సన్మానం



అచ్చంపేట నవంబర్ 1 ( విజన్ ఆంధ్ర) అచ్చంపేట పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు వజ్రమ్మ గారి పదవీ విరమణ మహోత్సవ సభ శనివారం ప్రధానోపాధ్యాయురాలు సరళ గారి అధ్యక్షతన బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ జీవన్ కుమార్ పాల్గొని మాట్లాడారు. 37 సంవత్సరాలుగా తన ఉపాధ్యాయ జీవిత కాలంలో ఎలాంటి మచ్చ లేకుండా అంకిత భావంతో బోధనలో క్రమశిక్షణతో ప్రేమాభిమానాలతో ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చి, ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పలుమార్లు అవార్డులు పొందిన వజ్రమ్మ టీచర్ పదవి విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాజస్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పద్మశాలి సంఘం నాయకులు కోట కిషోర్, పులిజాల రమేష్, దాసు శ్రీనివాసులు, చిలువేరు ధనరాజ్, వనం గీత, గుర్రం హైమావతి పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి ఉపాధ్యాయురాలు వజ్రమ్మ బుచ్చయ్య దంపతులకు సన్మానం చేశారు.



### కమ్మెట, అల్లవాడలో.. పశువులకు గాలికుటు వ్యాధి నివారణ టీకాలు

చేవెళ్ల,నవంబర్ 01 (విజన్ ఆంధ్ర): పాడిరైతులు పశువులకు గాలికుటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఆలూర్ పశువైద్యాధికారి దేవేందర్‌రెడ్డి సూచించారు. శనివారం చేవెళ్ల మండల పరిధి అల్లవాడ, కమ్మెట గ్రామాల్లో వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో పశువులకు గాలికుటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆలూర్ పశువైద్యాధికారి దేవేందర్‌రెడ్డి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కె.అశోక్, వీఎల్‌వో వెంకటయ్య, ఎల్ఎస్ఏలు శ్రీకాంత్, శ్రీనివాస్, ఓఎస్లు శ్రీధర్‌రెడ్డి, దేవేందర్, పాడి రైతులు పాల్గొన్నారు.

# వరద బాధితులను రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది

### బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 1: వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎవరు అధైర్య పడరాదని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 29వ తేదీన ఇంతకుముందున్నడు లేని విధంగా జిల్లాలో కురిసిన వర్షానికి నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్యంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో అతి భారీ వర్షం సంభవించి ప్రజలకు అపార ప్రాణ మరియు ఆస్తి నష్టం కలిగించిందని, పంట చేలలో ఉన్న వరి మరియు ఇతర పంటలే కాకుండా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో అమ్మడం కోసం తీసుకువచ్చిన వరిధాన్యంలో 90 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పూర్తిగా కొట్టుకపోవడమే కాకుండా వేలాది మెట్రిక్ టన్నుల వరిధాన్యం అకాల వర్షానికి తడిచి రైతులకు అపార నష్టాన్ని కలిగించిందన్నారు. ఈ అపారనష్టంపై వెంటనే స్పందించి స్వయంగా నాతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి నియోజకవర్గ పరిధిలోని మండలాలు మరియు నియోజకవర్గ కేంద్రంలో గల హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు తక్షణమే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అక్కన్నపేట మండలం మోత్కులపల్లి వద్ద వరదలో గల్లంతయి మృత్యువాత పడ్డ ముగ్గురి కుటుంబాలను, మరియు అధిక వర్షాలతో మృత్యువాత పడ్డ ఎనిమిది పశువుల యజమానులను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామన్నారు. ఈనెల 31వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఏరియల్ సర్వే ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో పంట నష్ట తీవ్రతను, చెడిపోయిన రహదారులను, కల్వర్టులను పరిశీలించి హనుమకొండ కలెక్టరేట్ లో అధికారులతో వరద నష్టం పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో అధిక వర్షాలతో ప్రధాన రహదారితోపాటు వివిధ కాలనీలలో నిలిచిన వరద నీటితో ప్రజలు పడ్డ ఇబ్బందులు భవిష్యత్తులో కలగకుండా హుస్నాబాద్ పట్టణంలో మురుగునీరు, వరదనీరు డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణానికి 80 కోట్ల రూపాయల తో డిపిఆర్ ను రూపొందించడం జరిగిందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో 2565 మంది రైతులకు సంబంధించిన 3454 ఎకరాలలో వరి,24 మంది రైతులకు సంబంధించిన 37 ఎకరాల మొక్కజొన్న, 290 మంది రైతులకు సంబంధించిన 454 ఎకరాల పత్తి పంట నష్టంను ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ఎకరానికి పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని అన్నారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో అధిక వర్షాలతో తడిసిన 100 మంది పైగా రైతులకు చెందిన 230 మెట్రిక్ టన్నులకు పైగా వరిధాన్యం తడువగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో తడిచిన ఆ వరి ధాన్యాన్ని మద్దతు ధరతో సేకరించి రైస్ మిల్లులకు తరలించడం జరిగిందన్నారు.

# నష్టపోయిన రైతులకు ధైర్యం చెప్పండి

**- హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి..**

**- రైతులు అధైర్యపడొద్దు ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుంది..**

చిగురుమామిడి,నవంబర్01 (విజన్ ఆంధ్ర):వర్షాలతో నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు.శనివారం రేకొండ,వరదలతో నష్టపోయిన గ్రామాల్లో ప్రజలు,రైతుల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి అన్ని రైతులను,వివిధ రకాలుగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు అధికార యంత్రాంగంతో చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.అధికారుల తో యుద్ధ ప్రాతిపదికన గ్రామాల్లో సర్వేలు చేయిస్తున్నారని అన్నారు.ప్రజా ప్రతినిధులు ఆపదలో ఉన్న వారికి ధైర్యం చెప్పండి కానీ అధైర్యపరచవద్దు. హుస్నాబాద్ ప్రాంతంలో వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.జరిగిన విపత్తు నష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఏరియల్ సర్వే చేయించారన్నారు. ప్రజా ప్రతినిధులు రైతుల వద్దకు వెళ్లి వాలంటీర్లుగా ధైర్యం చెబుతూ పనిచేయాలన్నారు. బాధిత రైతులను గుర్తించి ఎకరాకు 10వేల రూపాయలు,మృతుల కుటుంబాలకు 10లక్షల ఎక్స్ గ్రేషియా,పొలంలో ఇసుక మేటలను తొలగించేందుకు ఎకరాకు లక్ష రూపాయలు,ఇండ్లు మునిగిపోయిన వారికి 15వేలు,గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు.ఈ ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గీకూరు రవీందర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం అనేది చాలా బాధాకరం అయినప్పటికీ వర్షాలు వరదలతో నష్టపోయిన రైతులను కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు.రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులను ఆదుకునేందుకు సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఎప్పటికప్పుడు తన వంతు కృషి చేస్తున్నారన్నారు.రాజకీయ పబ్బం గడుపుకునేందుకే బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో ఇబ్బందుల్లో ఉన్న రైతుల వద్దకు వచ్చి రాజకీయం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులు వడగండ్ల వర్షాలతో నష్టపోతే ఒక్క రూపాయి కూడా ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిటిమల రవీందర్,జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పూదరి వేణుగోపాల్,గాదెపాక సునీల్,రెంటాల లావణ్య,ఎనగందుల లక్ష్మణ్,పోతరవేణి, శివాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

